0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 263 విశాఖపట్నం, 05 ఆగస్టు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

భూమిలిలో వేగవంతంగా అభివృద్ధి పనులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): జిల్లాలో నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు విశాఖ జిల్లా ఇంచార్జి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు వద్దకు చేర్చడంలో అధికారులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి అన్నారు. డిసెంబర్ నాటికి రీసర్వే పనులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భీమిలి నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్ష సమావేశం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య , జిల్లా ఇంచార్జ్ మంత్రి విడదల రజిని టీటీడీ అధ్యక్షులు వైవి సుబ్బారెడ్డి తో కలిసి నిర్వహించారు.

వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో ఇంచార్జ్ మంత్రి విడదల రజిని సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా రెవెన్యూ, జివిఎంసి , నాడు -నేడు , ప్రాధాన్యతా భవనాలు, గడప గడపకు మన ప్రభుత్వం , పంచాయతీ రాజ్ తదితర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జునభీమిలి నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి పనులు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు.

ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి విడదల రజిని మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం లో జీవో నెం.388 ద్వారా 3010

(మిగతా 2లో)

విశాఖ డివిజన్‌లో రూ. 800 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విశాఖపట్నంలో సుమారు రూ.800 కోట్ల విలువైన పలు రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఈ ఏడాది ఆమోదం లభించిందని బీజేపీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ తెలిపారు.

కొత్తగా ఆమోదించబడిన ప్రాజెక్ట్‌లలో ఈ క్రిందివి ఉన్నాయి.

విశాఖపట్నం మరియు గోపాలపట్నం (15.3 కి.మీ) మధ్య 3వ మరియు 4వ లైన్ కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ 159.47 కోట్ల వ్యయంతో 27.04.2023న ఆమోదించబడింది.

1.04.2023న 302.20 కోట్ల వ్యయంతో దువ్వాడ మరియు సింహాచలం నార్త్ (20.543 కి.మీ) మధ్య 3వ మరియు 4వ లైను కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ 1 ఆమోదించబడింది.

గంగవరం పోర్ట్-విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (12.04 కి.మీ) మధ్య డై లైన్‌తో సహా వర్షపూడి మరియు గేట్ జంక్షన్ క్యాబిన్ మధ్య 3వ మరియు 4వ లైన్ యొక్క కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ 154.28 కోట్ల వ్యయంతో 11.04.2023న ఆమోదించబడింది.

సింహాచలం (7.135

(మిగతా 2లో)

మార్గదర్శి కేసు తెలంగాణాలోనే విచారణ

ఏపీలో తీవ్ర నంచలనం రేపుతున్న మార్గదర్శి చిట్స్ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలంటూ ఏపీ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ కేసుల బదిలీపై తుది విచారణను ముగిస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ వ్యవహారాన్ని తెలంగాణ హైకోర్టే విచారిస్తుందని స్పష్టం చేసింది.

మార్గదర్శి చిట్స్ పై నమోదైన కేసులని తెలంగాణ హైకోర్టు నుంచి ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ అవసరం లేదని సుప్రీంకోర్టు ఇవాళ తేల్చిచెప్పింది.

(మిగతా 2లో)

ఏయూలో ఇ బుక్స్, ఇ-జర్నల్స్

గ్రంధాలయంలో రూ 50 లక్షల వ్యయంతో అధునాతన వసతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ వి.ఎస్ కృష్ణ గ్రంధాలయంలో నూతనంగా ఇ-బుక్స్, ఇ-జర్నల్స్ సదుపాయాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పీటిని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ త్వరలో గ్రంధాలయంలో నూతనంగా ఏ.సి రీడింగ్ రూమ్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో ఏయూ గ్రంధాలయాన్ని పూర్తిస్థాయిలో ఆధునికరించి, అభివృద్ధి చేసే పనులను పూర్తిచేస్తామన్నారు. డిజిటలైజేషన్ దిశగా అన్ని కోణాల్లో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు.నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఇ బుక్స్,

(మిగతా 2లో)

రాబోయే రోజుల్లో మరిన్ని మార్పులు చూస్తాం : సీఎం

సహకార వ్యవస్థను వైయస్ రాజశేఖరరెడ్డి బలోపేతం చేశారని, అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్(ఆప్కాబ్) పట్టాభ్యత వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రస్తావించారు. ఆప్కాబ్ రాష్ట్రంలోని రైతులకు అండిస్తున్న సేవలను ఆయన అభినందించారు.

ఆప్కాబ్ నెలబడిన పరిస్థితి చూస్తే గర్వంగా ఉందని చెబుతూ బ్యాంకు సూతన లోగో, పాస్టల్ స్టాంపును ఆయన ఆవిష్కరించారు. ఆప్కాబ్ కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్న వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి ఆప్కాబ్ కృషి చేస్తోంది.

ఆర్‌బీకే స్థాయిలోనే రుణాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందని, ఆప్కాబ్‌తో అనుసంధానం చేశామని వివరించారు. 1963లో ప్రారంభమైన ఆప్కాబ్.. చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి పనిచేస్తోందన్నారు. ఆప్కాబ్ పరిధిలో 13 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, 1995 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక రూ.36,732 కోట్ల టర్నోవర్ సాధించిందని ముఖ్యమంత్రి జగన్ వివరించారు.

ఎలమంచిలిలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం

అనకాపల్లి, (విశాఖ సమాచారం): శాసనసభ్యురు యు.వి. రమణమూర్తి రాజు మార్గదర్శకంలో జిల్లా కలెక్టర్ వారి నాయకత్వంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలమంచిలి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి పీడిక రాజన్న దొర పేలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం ప్రతి వారం ఒక నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులను గూర్చి ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తి రాజు (కన్నబాబు) ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకురాగా కలెక్టర్ వాటికి సంబంధించి జరిగిన పనులు తీసుకోవలసిన చర్యలను గూర్చి అధికారులతో చర్చించి ఆదేశాలిచ్చారు.

పూడిమడక జెట్టి, ఎలమంచిలి పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు, ఎలమంచిలి లో రైలు ఓవర్ బ్రిడ్జ్, కొండకర్ల ఆవ సుందరీకరణ మొదలైన కార్యక్రమాల కొరకు చేపట్టవలసిన చర్యలను గూర్చి చర్చించారు. అదేవిధంగా కలెక్టర్ సమీక్ష చేస్తూ ఇళ్ల నిర్మాణాలు, వైయస్సార్ ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, జల జీవన మిషన్, పూడిమడక వాటర్ స్కీం, నాడు నేడు పనులు, పాఠశాలల్లో మౌలిక వసతులు మొదలైన వాటి గురించి చర్చించారు. వీటికి ప్రభుత్వం నుండి మంజూరు ఆదేశాలు, నిధులు మంజూరుకు అవసరమైన దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్, సిపిఓ రామారావు, డి ఆర్ డి ఎ పి డి లక్ష్మీపతి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, జిల్లా అర్ణబ్యూఎస్ అధికారి,

(మిగతా 2లో)

విపక్షాల కూటమికి 'ఐఎన్‌డీఐఏ' పేరుపై హైకోర్టు నోటీసు

న్యూఢిల్లీ: అధికార ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీల కూటమికి 'ఇండియా' అని పేరు పెట్టడంపై ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైన నేపథ్యంలో హైకోర్టు విపక్షాల కూటమికి నోటీసులు జారీ చేసింది.

అధికార బీజేపీ పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా 26 ప్రతిపక్షాలు ఏకమై ఆ కూటమికి 'ఇండియా'(ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇంక్లూజివ్ అలయన్స్) అని నామకరణం చేసిన సంగతి తెలిసిందే. ఈ కూటమికి ఇండియా అని నామకరణం చేయడంపై ముందట్లోనే వ్యతిరేకత వచ్చింది. దీనిపై ఎలెక్షన్ కమిషన్ కు నివేదించినా కూడా వారు స్పందించకపోవడంతోనే పిటిషనర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారని హైకోర్టు తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి నతీష్ చంద్ర శర్మ న్యాయమూర్తి అమిత్ మహాజన్ నేతృత్వంలోని డివిజనల్ బెంచ్ వెంటనే కేంద్ర హోంశాఖ, ఎలక్షన్ కమిషన్, 26 పార్టీలు దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా కోరింది.

కానిస్టేబుల్ భార్య క్రైమ్ కహానీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): అన్యోన్య బంధం.. ఇద్దరు పిల్లలు.. సాఫీగా సాగుతున్న కాపురంలో వివాహేతర బంధం చిచ్చు పెట్టింది. ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. నువ్వు నాతో లేకపోయినా పర్వాలేదు.. వాడితో సుఖంగా ఉండు అని ఆమెకు భర్త చెప్పాడు. అయితే పిల్లలు నాకు ఇవ్వు నేను బాయ్ ఫ్రెండ్ దగ్గరకు వెళ్ళిపోతాను అని భార్య చెప్పింది. నీతో పిల్లల్ని పంపిస్తే వాళ్ల భవిష్యత్తు ఉండదు నాతోనే ఉంటుకుంటా.. అని భర్త చెప్పాడు. ఇక అనుకున్నది జరగడం లేదు.. కలహాలు మొదలయ్యాయి.. అడ్డుగా ఉన్నాడు. ఇక బాయ్ ఫ్రెండ్ తో విషయాన్ని చెప్పింది. ఓ ప్లాన్ డేస్ స్కెచ్ వేసింది. ప్రియుడితో కలిసి భర్త ఊపిరి తీసి ఏమీ ఎరగనట్టు ఉండిపోయింది. సాధారణ మరణంగా చిత్రికరించే ప్రయత్నం చేసి అడ్డంగా బుక్ అయింది. ఇది విశాఖలో.. ఓ కానిస్టేబుల్ అనుమానాస్పద మృతి వెనుక ఉన్న భార్య క్రైమ్ స్కెచ్..! విశాఖ వన్ టౌన్ లో కానిస్టేబుల్ రమేష్ అసిస్టెంట్ రైటర్ గా పని చేస్తున్నాడు. ఇంట్లో రాత్రి పడుకుని తెల్లారేసరికి శవంగా మారాడు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు పోలీసులు. మృతి వెనుక మిస్టరీ వీడింది. హత్యగా నిర్ధారించారు పోలీసులు. ప్రియుడు సహకారంతో భర్తను హత్య చేసింది కానిస్టేబుల్ భార్య. కానిస్టేబుల్ భార్య శివజ్యోతి, టాక్సీ డ్రైవర్ రామారావు, మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివాహేతర బంధమే హత్యకు కారణంగా తెలింది. ఊపిరాడకుండా చేసి కానిస్టేబుల్ రమేష్ హత్య చేశారు. ఆపై సాధారణ మరణంగా చిత్రించే ప్రయత్నం చేశారు.

డ్యూటీ నుంచి తిరిగి ఇంటికి వెళ్లిన కానిస్టేబుల్ రమేష్ రాత్రి పడుకొని మరునటి రోజు ఉదయం తిరిగి లేవలేదు. ప్రాణాలు కోల్పోయాడు. విగత జీవిగా మారాడు. రాత్రి పడుకుని తెల్లారేసరికి లేవలేదని భార్య చెబుతూ వచ్చింది. బంధువులకు ఇదే విషయాన్ని కాల్ చేసి చెప్పింది. అందరినీ నమ్మించే ప్రయత్నం చేసింది. ఏదుపు మొదలు పెట్టింది. కానీ ఎక్కడో చిన్న అనుమానం. ఎందుకంటే ఇద్దరి మధ్య గత కొన్ని వాగ్వాదాలు జరుగుతున్నాయి. దానికి తోడు పూటుగా మద్యం సేవిస్తున్నట్లు భార్య వీడియోను చిత్రీకరించింది. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపారు. అనుమానాలపై

(మిగతా 2లో)

సబ్ ట్రెజరీ భవనాల నిర్మాణానికి 200 కోట్లు

విజయనగరం: రాష్ట్ర ప్రయోజనాల సాధనకు, రాష్ట్రంలో జరిగే మంచి కార్యక్రమాలకు ప్రతిపక్షాలు, మీడియా సహకరించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కోరారు. గత ప్రభుత్వ హయాంలో సాధించలేని ఎన్నో విభజన హామీలను కేంద్ర ప్రభుత్వంతో పోరాడి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నేతృత్వంలో సాధించామని, దీనిని కూడా ప్రతిపక్షాలు సహించలేకపోతున్నాయన్నారు. రెండేళ్ల పాటు కోవిడ్ కష్టాలు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో కంటే తక్కువగానే అప్పులు చేశామన్నారు. తీసుకున్న అప్పుల శాతం కూడా గత ప్రభుత్వం కంటే తక్కువగా వుందన్నారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, ప్రభుత్వం తీసుకుంటున్న రుణాలపై ప్రతిపక్షాలు, ఒక వర్గం మీడియా అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం ప్రతి

రాష్ట్రం అప్పులు చేస్తుంటాయని అది సహజమన్నారు. అయితే ప్రభుత్వం తీసుకుంటున్న రుణాలను మీడియాలో పదేపదే ప్రచారం చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరోజూ రుణాలు తీసుకుంటున్నదనే భావన కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి చెప్పారు.

గత నాలుగేళ్లలో ఎన్నడూ లేని రీతిలో కేంద్రం నుంచి పెద్ద ఎత్తున రాష్ట్రానికి జాతీయ రహదారుల ప్రాజెక్టులు మంజూరయ్యాయని ఇది ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ ప్రభుత్వ ఘనత అని చెప్పారు.

రాష్ట్ర ఆర్థికశాఖ నిధులు రూ.14.30 కోట్లతో జిల్లాలోని ఆర్థిక శాఖకు అనుబంధంగా వుండే పలు కార్యాలయాలకు వనతి కల్పించే నిమిత్తం కలెక్టర్ కార్యాలయ సముదాయంలో నిర్మించిన సమగ్ర జిల్లా ఆర్థిక కార్యాలయాల సముదాయాన్ని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా

(మిగతా 2లో)

ఒకే రోజు 508 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన

దిల్లీ: దేశంలో రద్దీ ఎక్కువగా ఉన్న రైల్వేస్టేషన్లను ఆధునికీకరించే లక్ష్యంతో ఈ ఏడాది 'అమృత్ భారత్ స్టేషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రధాని మోదీ ఈ నెల 6న దేశంలోని 508 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. వీటిలో ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లలో 55, బిహార్‌లో 49, మహారాష్ట్రలో 44, పశ్చిమ బంగాల్‌లో 37, మధ్యప్రదేశ్‌లో 34, అసోంలో 32, ఒడిశాలో 25, పంజాబ్‌లో 22, గుజరాత్, తెలంగాణలో 21, ఝార్ఖండ్‌20, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 18, హరియాణాలో 15, కర్ణాటకలో 13 స్టేషన్లు ఉన్నాయి.

"దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైల్వేస్టేషన్లను రూ.24,470 కోట్ల ఖర్చుతో పునరాభివృద్ధి చేయనున్నారు. నగరానికి

ఇరువైపులా అనుసంధానం ఉండేలా ఆయా స్టేషన్లను సిటీ సెంటర్లుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడంతోపాటు.. రైల్వే స్టేషన్ కేంద్రంగా నగరాభివృద్ధి జరుగుతుందని (ప్రభుత్వం భావిస్తోంది" అని ప్రధాని కార్యాలయం (PMO) ఒక ప్రకటనలో తెలిపింది.

'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్'.. ఏపీలో తొలి విడతలో అభివృద్ధి చేసే 11 రైల్వే స్టేషన్లు ఇవే..

రైల్వే వంటి ప్రజా రవాణా వ్యవస్థలను దేశంలోని ప్రజలు ఎక్కువగా వినియోగిస్తుంటారని, అలాంటి చోట్ల అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సౌకర్యాలు కల్పించడం ప్రాధాన్యంగా అభివృద్ధి జరగాలని తరచూ ప్రధాని మోదీ అభిప్రాయపడుతుంటారని పీఎంవో వెల్లడించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని 1,309 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో భాగంగా 508 స్టేషన్ల పునరాభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు.

పంచాంగం
శనివారం 05-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
అధిక శ్రావణ మాసం
తిథి : బ. చవితి ప. 03.01
నక్షత్రం : పూర్వాభాద్ర ఉ. 11.00
వర్జ్యం : రా. 07.55 ల 09.25

విశాఖ సమాచారం
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

అనకాపల్లిలో సందడి చేసిన బేబీ చిత్ర యూనిట్

అనకాపల్లి, (విశాఖ సమాచారం): మాస్ మూవీ మేకర్స్ పతాకంపై యస్.కె.యన్ నిర్మాణ సారథ్యంలో సాయి రాజేష్ దర్శకత్వంలో ఆనంద్ దేవరకొండ,విరాజ్ అశ్విన్ ,వైష్ణవి చైతన్య ముఖ్య పాత్రధారులుగా రూపొందిన బేబీ చిత్రం విశేషమైన ప్రేక్షక ఆదరణతో విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నికేంద్రాల్లో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో ముందుకు సాగుతున్న సందర్భంగా విజయోత్సవ యాత్రలో భాగంగా అనకాపల్లి రాజా థియేటర్ కి ఈ చిత్ర యూనిట్ శుక్రవారం వచ్చింది. ఈ సందర్భంగా చిత్ర హీరో హీరోయిన్లు ప్రేక్షకులను ప్రత్యక్షము గా కలుసుకోవడానికి విచ్చేసారు.ఈసందర్భంగా థియేటర్ కి విచ్చేసిన చిత్ర యూనిట్ థియేటర్ లో కి అడుగుపెట్టి హాల్ అనకాపల్లి అని అనగానే ప్రేక్షకుల హర్షధ్వనాలతో థియేటర్ హోరెత్తిపోయింది...చిత్ర నిర్మాత యస్.కె.యన్ మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకులు చూపిస్తున్న ఆధార అభిమానాలు మరువలేనివన్నారు . చిత్ర కథానాయకులు ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, కథానాయకి వైష్ణవి చైతన్య, అనకాపల్లి సినీ ప్రేక్షకులకు చూపిస్తున్న ఆదరణ మరువలేనిది అన్నారు .ఈకార్యక్రమంలో పూర్వి ఎక్స్ర్స్ అధినేత వేగి శ్రీనివాసరావు, థియేటర్ యాజమాన్యం తాటి కొండ జవం,తాటికొండ చిన కామేష్,మేనేజర్ ఆడారి ప్రభాకర్,ఏజెంట్ మువ్వల అప్పారావు తదితరులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు పి..చందు వ్యాఖ్యానం వ్యవహరించారు

నీళ్లలో దూకిన సాకర్ ఆటగాడు.. బలి తీసుకున్న మొసలి

కోస్టారికాకు చెందిన సాకర్ ఆటగాడు జీసస్ ఆల్బెర్టో లోపెజ్ ఆర్టిజ్ (29) మొసలి బారిన పడి ప్రాణాలు కోల్పోయాడు. రోజువారీ వ్యాయామంలో భాగంగా ఈత కొట్టేందుకు నదిలో దిగిన అతడిని మొసలి బలి తీసుకుంది. స్పానిష్ వార్తా పత్రిక మార్కా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆల్బెర్టో లోపెజ్ ఈత కొట్టేందుకు కెనాస్ నదీ తీరానికి వెళ్లాడు. అక్కడ మొసళ్లు ఉన్నాయని, ఈ ప్రాంతం ప్రమాదకరమైనదని అక్కడున్న వారు హెచ్చరించారు. అయినా, వెనక్కి తగ్గని ఆల్బెర్టో.. అక్కడ చేపలు పట్టేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఓ చిన్న వంతెనపై నుంచి కిందికి దూకాడు.

తొలిసారి రష్యా వాణిజ్య పోర్టుపై ఉక్రెయిన్ సముద్ర డ్రోన్ దాడి..!

అక్కడికి కొద్దిసేపటికే.. ఓ మొసలి ఆల్బెర్టో పైపు దూసుకు రావడం అక్కడున్న వారు గమనించారు. వాళ్లు అతడిని హెచ్చరించేలోపే.. నీళ్లలో పెనుగులాట చోటు చేసుకుంది. ఆల్బెర్టోను బలవంతంగా అది నదిలోపలికి లాక్కెళ్లిపోయింది. దీంతో భయభ్రాంతులకు గురైన వారంతా జరిగిన విషయాన్ని పోలీసులకు చెప్పారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు ఆల్బెర్టో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గజఈతగాళ్లను రంగంలోకి దించారు. అవసరమైతే.. మొసలిని హతమార్చేందుకు స్థానిక అధికారులు అనుమతి ఇచ్చారు. ఈ ఘటన కోస్టారికా రాజధాని శాన్‌జోస్‌కు 140 మైళ్ల దూరంలో చోటు చేసుకుంది.

ఆల్బెర్టో మృతిని ధ్రువీకరిస్తూ కోస్టారికన్ అసోన్సో లీగ్ ఫుట్‌బాల్ జట్టు ఫేస్‌బుక్‌లో పోస్టు చేసింది. ఆల్బెర్టో ఆత్మకు శాంతి చేకూరాలని, ఉత్తమ ఆటగాడిగా, కోచ్‌గా, మెంటార్‌గా ప్రస్తుత ఆటగాళ్ల మనస్సుల్లో ఆయన ఎప్పటికీ సజీవంగానే ఉంటారని రాసుకొచ్చింది. డిపార్టివో రియో కెనాస్ ఫుట్‌బాల్ సమాఖ్యలో ఆల్బెర్టోకు సభ్యత్వం ఉంది. అయితే, మొసలి దాడికి గురై ఆల్బెర్టో ప్రాణాలు విడిచాడా? లేదంటే నీళ్లలో మునిగి ఊపిరి ఆడక చనిపోయాడా అనేదానిపై కోస్టారికన్ అసోన్సో స్పష్టత ఇవ్వలేదు.

(మొదటి పేజీ తరువాయిలు)

భీమిలిలో వేగవంతంగా అభివృద్ధి పనులు

అభ్యంతరం లేని ఆక్రమణలకు కన్వేయన్స్ డీడ్ పొందుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 1957 మందికి కన్వేయన్సు డీడ్ పూర్తి చేశామన్నారు. సింహాచల ఐ ఆర్ టి ఎస్ పనులో భాగంగా మొదటి దశ గోశాల నుంచి తొలి పావంచా వరకు పనులు త్వరలోనే ప్రారంభించినట్లు తెలిపారు. మధురవాడలో ఆగస్టు చివరి నాటికి ఆరు చోట్ల రోడ్ల వెడల్పు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.

నియోజకవర్గంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేయాలన్నారు. బొయపీది, వేములవలస, కొరాడ, బనాడ , మజ్జవలస , లక్ష్మీపురం లలో ఇండ్ల పట్టాలు కొరకు , పలు చోట్ల భూముల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో గల జాతీయ రహదారి సమస్యల పట్ల చర్చించారు.

టిటిడి ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఫూట్ రోడ్డు పనులు త్వరలోనే చేపడతామని అన్నారు. జగనన్న కాలనీలో ఇండ్లు పొందిన లబ్ధిదారు ఎవరైనా చనిపోయినట్లయితే వారి వారసులకు ఇండ్ల స్థలం అందజేయాలని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు .

భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. భీమిలి నియోజకవర్గం రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గమని , దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని అన్నారు. భీమిలిలో గొస్తని నదిపై బ్రిడ్జి పనులు చేపట్టాలని అన్నారు . ఆదివీధంగా ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలం సిద్ధంగా ఉందని నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు తెలిపారు . అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఫూట్ రోడ్ పనులు చేపట్టాలని టీటీడీ ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని కోరారు. ఎన్ఆర్ఈజిఎస్ పథకం ద్వారా రోడ్డు పనులు తిరిగి ప్రారంభించాలని అన్నారు. చంద్రంపాలెం హైస్కూల్ దగ్గర ప్రమాదాలు నివారణకు పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 19 గ్రామాలలో రీ సర్వే పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.నాడు-నేడు పనుల ద్వారా భీమిలి నియోజకవర్గం లో 8 పట్టణ ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. 3 పట్టణ ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నాడు-నేడు ద్వారా ఫేస్-%×% క్రింద 97 పాఠశాల భవనాలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఫేస్-2 లో భాగంగా 150 పాఠశాలలలో సుమారు 52 కోట్ల రూపాయల తో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గతవగడపకు మన ప్రభుత్వం పనులలో భాగంగా అనుమతి పొందిన 220 పనులకు గాను 179 పనులను ప్రారంభించినట్లు తెలిపారు. 79 పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు , కార్పొరేటర్లు తమ సమస్యలను వివరించారు . నవరత్నాలలో భాగంగా స్థలాలు పంపిణీ, పలు చోట్ల జాతీయ రహదారిపై నీటి నిలువ సమస్యలు, వేములవలస వద్ద రోడ్డుపై నీటి నిలువ ఇబ్బందులు, పూల మార్కెట్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జే సుభద్ర, జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్, కమిషనర్ సాయి కాంత్ వర్మ ,భీమిలి నియోజక వర్గం నుండి జడ్పిటిసిలు, ఎంపీపీలు పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ డివిజన్‌లో రూ. 800 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు

కి.మీ) వద్ద పెందుర్తి మరియు సింహాచలం నార్త్ మధ్య రైలు స్థైవర్ 183.65 కోట్లతో 11.04.2023న ఆమోదించబడింది.

సామర్థ్య పరిమితులను అధిగమించడం, రైలు ఆలస్యాను తగ్గించడం తదితరాల కోసం ఈ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు.

భవిష్యత్తులో విశాఖపట్నంలో ట్రాఫిక్ పెరుగుదలను తీర్చడానికి. ఈ ప్రాజెక్టుల కోసం భూసేకరణ పనులు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

మార్గదర్శి కేసు తెలంగాణాలోనే విచారణ

విచారణపై ఇప్పటికే తాము నిర్ణయం తీసుకున్నందున మరోసారి దీనిపై విచారణ అవసరం లేదని తెలిపింది. మరోవైపు మార్గదర్శి చిట్ ఫైర్మన్ రామోజీరావు, ఎండీ శైలజా కిరణ్ పై కలిన చర్యలు తీసుకోవద్దన్న తెలంగాణ హైకోర్టు ఆదేశాల్నూనా కోర్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

మార్గదర్శి చిట్స్ అక్రమాలకు పాల్పడిందంటూ ఏపీ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్లపై ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోంది. అయితే ఈ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇస్తున్న ఆదేశాల నేపథ్యంలో ఈ పిటిషన్లను ఏపీకి బదిలీ చేయాలని సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం కోరింది. అయితే జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ కేవీ విశ్వనాథన్ లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం దీనిపై మరోసారి విచారణ చేసేందుకు అంగీకరించలేదు. తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత దానిపై అభ్యంతరాలు ఉంటే తమను మరోసారి ఆశ్రయించవచ్చని తెలిపింది.

ఇప్పటికే ఏపీలో మార్గదర్శి సంస్థలపై సీఐడీ దాడులు కొనసాగిస్తోంది. సంస్థకు చెందిన పలువురు మేనేజర్లను అరెస్టులు కూడా చేసింది. ఛైర్మన్ రామోజీరావు, ఎండీ శైలజాకిరణ్ లను హైదరాబాద్ వెళ్లి విచారించింది. అలాగే మార్గదర్శి కస్టమర్లకు కూడా నోటీసులు జారీ చేసింది. మార్గదర్శి చిట్స్ అక్రమాలపై పత్రికల్లోనూ భారీ ప్రకటనలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో మార్గదర్శి కేసులపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లకు ప్రాధాన్యత ఏర్పడింది.

ఏయూలో ఇ బుక్స్, ఇ-జర్నల్స్

ఇ జర్నల్స్‌ను విద్యార్థులు, అధ్యాయులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రంథాలయలో ఉన్న తాలపత్రాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేసి అందరికీ అందుబాటులో ఉంచామన్నారు. అదే విధంగా శోధ్‌గంగలో 1854 స్థానంలో ఉన్న ఏయూ నేడు 8వ స్థానానికి చేరిందన్నారు. ఏఎఐకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉపయుక్తంగా మూడు వేలకు పైగా మెటీరియల్స్ త్వరలో ఏయూకు అందుబాటులో రానున్నాయని, పీటిని గ్రంథాయలంలో విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంచడం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను ఉన్నత విద్యలో పెంచే విధంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో బోధన ఖాళీలు భర్తీ చేయడం జరుగుతోందన్నారు. ఒక్కసారిగా 3800 ఆచార్యుల ఉద్యోగాలు భర్తీ చేయడం చారిత్రాత్మకం నిలుస్తుందన్నారు. ఏయూలో బోధన ఖాళీల భర్తీలో కేవలం ప్రతిభకు మాత్రమే అవకాశం ఇస్తామన్నారు. విశ్వవిద్యాలయం చారిత్రాత్మక మౌళిక వసతుల కల్పన జరుగుతోందని, పీటిలో కొన్ని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఇటీవల ప్రారంభించారన్నారు. అదే విదంగా వర్సిటీలో మూడు ప్రాంతాలలో ప్రత్యేకంగా పార్క్‌లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సామత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, గ్రంథాయాధికారి ఆచార్య పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో అభివృద్ధి పనులు మిలిమిత వేగవంతం

పంచాయతీరాజ్ ఈఈ వీరనాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి, ఎలమంచిలి మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఎలమంచిలి అచ్యుతాపురం రాంబిల్లి మండలాల మండలాల తాసిల్దార్ లో ఎంపీడీవాలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ భార్య క్రైమ్ కహానీ

కూపీ లాగిన పోలీసులకు ఆధారాలు దొరికాయి. పోలీసుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రశ్నించినందుకే భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. పోస్టుమార్టం రిపోర్ట్ లో ఊపిరి ఆడకుండా కానిస్టేబుల్ రమేష్ ప్రాణాలకు కోల్పోయినట్లు ప్రాథమిక నివేదిక రావడంతో.. కానిస్టేబుల్ రమేష్ ది హత్యగానే పోలీసులు నిర్ధారించారు.

వెళ్లిపోమన్నా ఉసురుతీసింది

వివాహేతర సంబంధం తెలిసి.. రమేష్ భార్యను ప్రియుడితో వెళ్లిపోమ్మన్నారు. ఎన్నిసార్లు తనకు చెప్పినా ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఇక గుండెను రాయి చేసుకున్నారు రమేష్. నువ్వు నాతో ఉండకు వాడితో వెళ్ళిపో.. అని భార్యకు సూచించారు రమేష్. అయితే తాను పిల్లలను తీసుకు వెళ్లిపోతానని చెప్పుకొచ్చింది భార్య. పిల్లలు పదిలి వెళ్లాలని రమేష్ చెప్పడంతో.. అడ్డొస్తున్నదని హత్యకు ప్లాన్ చేసింది శివ జ్యోతి.

గిలగిలా కొట్టుకుంటుంటే కదలకుండా కాళ్ల పట్టుకుంది..

భర్త తనకు ఇబ్బందిగా మారతడని.. అడ్డు తొలగించాలని ప్లాన్ చేసిన భార్య శివాని.. ప్రియుడికి చెప్పడంతో.. ప్రియుడు తనకు తెలిసినవాడైన సీలాను పురమాయించాడు. అందుకు లక్ష రూపాయలకు ఇచ్చినట్లు కూడా పోలీసుల ప్రాథమికంగా గుర్తించారు. హత్య జరిగిన సమయంలో భార్య శివజ్యోతి కానిస్టేబుల్ కాళ్ల పట్టుకోగా.. ప్రియుడు పురమాయించిన మూడో వ్యక్తి నీలా.. కానిస్టేబుల్ ముఖంపై తలగడ అదిమి ఊపిరి తీశాడు. ప్రియుడు రామారావు ఇంటి బయట కాపలా కాశాడు. ఊపిరితిశాక ఎవరి దారిన వాళ్ళు వెళ్లిపోయారు. శివ జ్యోతి ఉదయం నుంచి డ్రామా మొదలు పెట్టేసింది.

బెనిఫిట్స్ అన్ని కొట్టేయాలని ప్లాన్..

అయితే సాధారణ మరణంగా చిత్రీకరించి రామారావుకు ప్రభుత్వం నుంచి అందే బెనిఫిట్స్ పూర్తిగా కొట్టేయాలని ప్లాన్ చేసింది భార్య. ఇదే విషయాన్ని చెప్పారు సిపి త్రివిక్రమ్ వర్మ ఎందుకంటే.. ముందు హత్య చేసిందుకు ప్లాన్ చేసింది. ఆ తర్వాత హత్య చేయించింది. ఎవరి దారిన వాళ్లకు వెళ్లిపోమని చెప్పి నలభై ఇప్పింది. తెల్లారేసరికి డ్రామా ఆడింది. గుండెపోటుతో చనిపోయి ఉండొచ్చని క్రియేట్ చేసింది. ఎందుకంటే పూటుగా మద్యం సేవించినట్లు చెప్పుకొచ్చింది. ఓ పీడియా షూట్ చేసి మరీ చూపించింది. అంత క్రియేటివిటీ చేసినా చివరకు ఆమె మర్డర్ స్టోటుకి బయటపడక తప్పలేదు.

తొలుత నమ్మారు.. కానీ

భార్య బాధలో ఉన్నాడని బంధువులందరికీ తెలుసు. అదే అతన్ని కృంగదీసి చివరకు ప్రాణాలు కోల్పోయేలా చేసిందని బంధువులు అనుకున్నారు. ఎందుకంటే అటువంటి డ్రామా క్రియేట్ చేసింది భార్య శివాని. కానీ.. ఎక్కడో చిన్న అనుమానం. ఎందుకంటే రమేష్ కు ఆత్మహత్య చేసుకునే అంత పిరికి వాడు కాదు. అనారోగ్య సమస్యలు కూడా లేవు. మరి ఎలా ప్రాణాలకు కోల్పోయి ఉంటాడు..? బంధువులు ముందుగానే అనుమానించారు.. కానిస్టేబుల్ రమేష్ మృతి సాధారణ మరణం కాదని అనుమానాలు వ్యక్తం చేశారు. ఆ అనుమానాలు నిజమయ్యాయి. శివానితో పాటు ఆమె ప్రియుడు సహకరించిన మరో వ్యక్తిని కటకటాల్లోని నెట్టారు పోలీసులు. ఆమె వ్యామోహం ఇద్దరు పిల్లలను అనాథలు చేసింది.

సబ్ ట్రెజరీ భవనాల నిర్మాణానికి 200 కోట్లు

ఆర్థిక మంత్రి బుగ్గన మాట్లాడుతూ కేంద్ర మంత్రులు గణాంకాలతో సహా చేసే ప్రకటనలకు కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా రాష్ట్ర స్థాయిలో స్థానిక నాయకులు చెప్పిందే వాస్తవం అనే విధంగా ప్రచారం చేయడం సరికాదన్నారు. వాస్తవానికి మీడియా ప్రతిబింబించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మౌళిక సదుపాయాలకు నిధులు సమకూరుస్తుందనేందుకు ఈ భవనమే ఒక నిదర్శనమని చెప్పారు.

రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలకు, కట్టడాలకు ఒకే విధమైన శాశ్వత, ప్రామాణికమైన డిజైన్లు వుండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగాలకు అనుబంధంగా తమ ప్రభుత్వం పచ్చాక ఏపి స్టేట్ ఆర్కిటెక్చర్ బోర్డు ఏర్పాటు చేశామన్నారు. ఈ బోర్డు ద్వారా ప్రభుత్వ భవనాలకు అవసరమైన, అన్ని వసతులతో కూడిన ప్రామాణికమైన డిజైన్లు రూపొందించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్థిక సంబంధ కార్యాయాలకు మంచి వసతులతో కూడిన భవనం సమకూరడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో రూ.200 కోట్లతో 50 సబ్ ట్రెజరీ భవనాలు నిర్మిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే 30 భవనాలు పూర్తయ్యాయని, వీటి కోసం ఇప్పటికే రూ.35 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు కష్టజీవులని, ఎంతో సౌమ్యంగా, స్నేహపూర్వకంగా వుంటారని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటిఐలు, వైపుణ్యాభివృద్ధి సంస్థల్లో ఎన్ని విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని, వాటి ఫలితాలు రానున్న రోజుల్లో తెలుస్తాయని చెప్పారు.

విజయనగరం కలెక్టర్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరినట్లు మంత్రి బొత్స ప్రస్తావించారని, దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరిందని తమ దృష్టికి తీసుకువచ్చారని, దీని పరిస్థితిపై ఒక నివేదిక తెప్పించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కోరిన మేరకు ఫూల్‌బాగ్ రోడ్డుకు త్వరలోనే రూ.3 కోట్లు మంజూరు చేసేవిధంగా చర్యలు చేపడతామన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలోని ఇతర ప్రభుత్వ కార్యాలయాల కంటే విభిన్నంగా ఆధునిక వసతులలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఈ భవనాన్ని నిర్మించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భవనానికి డిజైన్లు రూపొందించి ఉత్తమంగా తీర్చిదిద్దిన ఇంజనీర్లను మంత్రి అభినందించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ భవనం 1983 ప్రాంతంలో నిర్మించారని, ప్రస్తుతం శిథిలావస్థకు చేరే పరిస్థితుల్లో వుందని, కొత్త భవన నిర్మాణం చేపట్టాలని లేదంటే తాత్కాలికంగా మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనం కూడా ఆలోచన చేయాలని కోరారు. ఫూల్‌బాగ్ రోడ్డుకు రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయడం ద్వారా నగరాన్ని సుందరీకరణ చేసి దివగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న ప్రయత్నాలకు చేయూతనివ్వాలన్నారు.

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో కీలకమైన ఆర్థికశాఖను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అత్యంత సమర్థవంతంగా గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నగరాన్ని గత నాలుగేళ్లలో సుందరీకరణ చేసేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నామని, వాటి పట్ల సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. నగరం పచ్చదనంతో వుండని మంత్రి ప్రశంసించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పంచేరియా రావత్, ఖజానా శాఖ సంచాలకులు డా.ఎన్.మోహనరావు, జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య, కంబాల జోగులు, జిల్లా ఖజానా అధికారి ఆర్.ఎ.ఎస్.కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాబాజి, జిల్లా ఆడిట్ అధికారి అరుణకుమారి, అసిస్టెంట్ పే అండ్ అకౌంట్స్ అధికారి (వర్క్స్) ఎం.రామనుబ్బయ్య, ఎ.పి.ఐ.ఎల్.ఐ. అసిస్టెంట్ డైరెక్టర్ ఫణికుమారి, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 05-08-2023

ప్రభుత్వాలు- అధికారాలు

ఢిల్లీ ఎన్‌సీఆర్‌ పరిధిలో పరిపాలనా విధానాలపై పార్లమెంట్‌ నూతన బిల్లును ఆమోదించింది. యావత్‌ భారతదేశాన్ని ఢిల్లీ కేంద్రంగా నడిపిస్తున్న కేంద్రప్రభుత్వం తన పరిధిలో కొన్ని అధికార కార్యకలాపాలను నియంత్రించగలిగే అధికారాలను పదిలం చేసుకోవడమే ఈ బిల్లు ప్రాముఖ్యత. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండే ఢిల్లీనగరం కేంద్రపాలిత ప్రాంతంగా నడుస్తోంది. రాష్ట్రంగా గుర్తింపబడి ముఖ్యమంత్రుల పరిపాలన జరుగుతున్నప్పటికీ లెఫ్టినెంట్‌ గవర్నరే పరిపాలనాధికారాలు ఉండేలా కేంద్రపాలిత ప్రాంత అధికార కార్యకలాపాల చట్టం కొనసాగుతోంది. అయితే కేంద్రప్రభుత్వాన్ని రాజకీయపరంగా ఢీకొట్టాలంటే అధికారయంత్రాంగాన్ని తమ గుప్పిట్లో ఉంచుకొని ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఇబ్బందులకు గురిచేయొచ్చు అనే ఉద్దేశ్యంతో కేజ్రీవాల్‌ ప్రభుత్వం కోర్టుకువెళ్లి మొత్తం అధికార నియంత్రణ అంతా తమచేతిలోనే ఉండేలా తీర్పును పొందింది. ఈ విషయం దేశరక్షణకు, కేంద్రప్రభుత్వ పరిపాలన సౌలభ్యానికి ప్రమాదకరమైన విషయంగా కేంద్రమంత్రిమండలి భావించింది. కేంద్ర రాజధాని పరిధిలో గల అధికారులు, పోలీసులు రాష్ట్రప్రభుత్వ నియంత్రణలో ఉంటే రాజకీయ ప్రాబల్యం పెరిగి కేంద్రప్రభుత్వ నిత్యవిధివిధానాలపై తీవ్రప్రభావం చూపిస్తుందని భావించి ఏకంగా పరిపాలనాధికార నియంత్రణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి సభ్యుల ఆమోదం పొందింది. ఈ బిల్లు విషయంలో జరిగిన ఓటింగ్‌లో ఇటీవల కొత్తగా ఏర్పడిన ప్రతిపక్ష కూటమికి వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ఎంపీలు రాజ్యసభలో గురువారం ఎగ్జిఏకు మద్దతు పలికారు.

సోమవారం బహుశా లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ అధికారాలను ధిక్కరించే ప్రవర్తన కొన్ని రాష్ట్రాలలో తీవ్రంగా ఉంది. వీటిలో మొట్టమొదటిది పశ్చిమ బెంగాల్‌లోని మమత బెనర్జీ తృణమూల్‌ కాంగ్రెస్‌ ప్రభుత్వం. మమత తన తీవ్రమైన వ్యక్తిగత విధానాలతో మోదీ ప్రభుత్వంపై గల కోపంతో కేంద్ర అధికారులకు సహకారం అందించకుండా, సీబీఐకి కూడా చుక్కలు చూపించింది. డీజీపీ స్థాయి అధికారి మమత బెనర్జీ చేతిలో కీలుబొమ్మగా మారిపాయి సీబీఐ అభిశంసనను ఎదుర్కొన్నారు. గతంలో చంద్రబాబునాయుడు కూడా ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రంలో సీబీఐ కార్యకలాపాలను నిషేధిస్తూ తీర్మానం చేశారు. మళ్ళీ ఆయనే ప్రతీదానికి సీబీఐ విచారణ కావాలంటూ డిమాండ్‌ చేస్తున్నారు. ముఖ్యమంత్రులు తమ అధికారాలను నిరంకుశంగా భావించినప్పుడు ఇలాంటి పెడధోరణులు వెలువడుతుంటాయి. తాను సర్వాధికారిని, ప్రజల నుండి సంపూర్ణ మద్దతు ఉందని, తాను ఏమి చేసినా చెల్లిపోతుందని, కేంద్రప్రభుత్వం తనకు అనుకూలంగా లేకపోతే దానిని ఢీకొట్టాలని, తన ప్రభావాన్ని రుచి చూపించాలని భ్రమపడిన ముఖ్యమంత్రులందరూ మట్టికొట్టుకుపోయారు. తెలుగుదేశం పార్టీ దారుణాతి దారుణంగా ఓడిపోవడానికి కారణం చంద్రబాబు నాయుడి నిరంకుశ విధానాలే అనేది అని పరిశీలనలు తేల్చిచెప్పాయి. అహంభావంతో ప్రధానమంత్రిపై రంకెలేసిన చంద్రబాబు చివరికి భయంతో పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయాన్ని, తెలుగుదేశానికి బద్ధ శత్రువైన కాంగ్రెస్‌ సహాయాన్ని కోరుతూ అనేక వేడికలపై నల్లబట్టలతో దిష్టిబొమ్మలా కనబడడం ఆయనను పదవీచ్యుతుణ్ణి చేసింది. ప్రశాంత్‌ కిషోర్‌ కుటిల రాజకీయ నీతితో ప్రమాదకరమైన వ్యక్తులను అండగా పెట్టుకొని మమతబెనర్జీ బెంగాల్‌లో గట్టెక్కి అశాంతితోనిండిన పరిపాలన కొనసాగిస్తోంది. బెంగాల్‌లో ఎక్కడ చూసినా మతఘర్షణలు, గృహ దహనాలు, హత్యలు, చోటుచేసుకుంటున్నాయి.

కేంద్రప్రభుత్వంలోని అధికార పార్టీతో రాజకీయవిభేదాలుంటే వాటిని రాజకీయంగా చూసుకోవాలి కానీ పరిపాలనాపరంగా భావిస్తూ చేతిలో ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కేజ్రీవాల్‌, చంద్రబాబునాయుడు, మమతబెనర్జీ వంటి వ్యక్తులు కేంద్రపరిపాలనకు ఆటంకం కలిగించే పనులు చేయడం గర్హనీయం. వీరందరూ ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. పెద్దమనిషి తరహా అంటే వ్యవహారాలపై అచితూచి ప్రవర్తించాలి గానీ, రాజకీయ విభేదాలతో ముడిపెట్టి ఆత్మవంచన చేసుకుంటూ కమ్యూనిస్టుల మాదిరిగా ప్రతీదానికి వ్యతిరేకిస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడదు. దేశంలో అహంభావంతో వ్యవహరించిన రాజకీయనాయకుడెవ్వరూ విజయవంతం కాలేదు. ప్రజల మద్దతును తన ప్రతిభగా భావించి తానే సర్వస్వం అనుకున్నవారంతా పతనమైపోయారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

విందరు నెం. SNTGSU/WAT-052023MSDAC-IPS

ఏపీ పేరు : ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టంతో మెకానికల్ సిగ్నలింగ్ సిస్టం యొక్క భర్తీకి సంబంధించిన వాల్టేర్ మార్షలింగ్ యార్డ్ యొక్క RYD వద్ద ఇంటిగ్రేటెడ్ పవర్ సప్లై సిస్టం (IPS) మరియు మల్టీ సెక్షన్ డిజిటల్ యాక్సిల్ కౌంటర్ (MSDAC) పరిష్కారం.

స్టేటస్ విలువ రూ.: 6,80,21,101.00, బయానా రూ. 4,90,100.00, భూర్తిచేయు కాలం :06 నెలలు

టెండర్ ప్రారంభ తేదీ : 02.08.2023

టెండరు దస్తావేజు మరియు మరిన్ని వివరములు : 16.08.2023 12.00 గం.లకు

ఈ టెండరుకు మానవుల్ ఆధారు అనుమతించబడిన మరియు స్వీకరించబడిన ప్రిన్సిపల్ మానవుల్ ఆఫీ పరిగణించబడదు. పై ఇ-టెండర్ యొక్క ఇ-టెండర్ డాక్యుమెంట్‌లతో కంపుగొని పూర్తి సమాచారం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లో అందుబాటులో ఉంది.

డివిజినల్ సీఫ్ ఇంజినీర్, వాల్టేరు.

PR-51/CG/23-24

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా పై నగర ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జీవీఎంసీ కమిషనర్ సీ.ఎం.సాయికాంత్ వర్మ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నగరంలో విరివిగా వర్షాలు పడుతున్న దృశ్య దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున నగర ప్రజలు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి పరిసరాలు పాడిగా ఉంచుకునే విధంగా చూడాలని ఇంటి పరిసరాలలో ఖాళీ సీసాలు, టైర్లు ఉంచరాదని, అలాగే పూల కుండీలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో నీరు, నీటి తొట్టెలు మొదలైనవి పాడిగా ఉంచుకోవాలన్నారు. ఇంటి కిటికీలకు, మరుగుదొడ్ల పైనున్న పైపులకు మెస్సులను ఆమర్చాలని దోమ తెరలు ఉపయోగించాలని, సాధ్యమైనంత వరకు వదులుగా, పొడపాటి దుస్తులను ధరించాలని ప్రజలకు సూచించారు. ఇంట్లో ఎవరికైనా జ్వరం వచ్చినచో వెంటనే వైద్యులను సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోని వైద్యులు సూచించిన మందులను తీసుకోవాలన్నారు.

అమృత భారత్ స్టేషన్‌గా విజయనగరం

రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు ఆన శంకుస్థాపన వర్చువల్ గా చేయనున్న ప్రధానమంత్రి నరేంద్రమోడి

విజయనగరం: జిల్లా కేంద్రంలోని విజయనగరం రైల్వేస్టేషన్ ను అమృత భారత్ స్టేషన్‌గా ఎంపికచేసి ప్రత్యేకంగా పనులు అభివృద్ధి చేయనున్నట్లు తూర్పుకోస్తా రైల్వేలోని వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరబ్ ప్రసాద్ తెలిపారు. దేశంలోని 508 రైల్వేస్టేషన్‌లను అమృత భారత్ స్టేషన్‌లుగా ఎంపికచేసి ప్రయాణీకుల కోసం అత్యాధునిక వసతులను కల్పిస్తూ అభివృద్ధి చేయనున్నారని వెల్లడించారు. దీనిలో భాగంగా విజయనగరం స్టేషన్‌ను కూడా ఎంపిక చేసి అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆగష్టు 6వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

అరకులోయ, (విశాఖ సమాచారమ్): శనివారం అరకు వ్యాలీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కో.ఆర్డినేటర్ తెంగంజి సోమేశ్వరరావు మాట్లాడుతూ రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును. స్వాగతిస్తున్నము హర్షం వ్యక్తం చేస్తున్నాము భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరియు బిజెపి పార్టీకి చెంప దెబ్బ అని కాంగ్రెస్ పార్టీ నుండి భావిస్తున్నాము అని అన్నారు ప్రియతమ నేత రాహుల్ గాంధీ. దేశంలో జోడో యాత్ర. చేపట్టినప్పుడు ప్రజల్లో మంచి ఆదరణ వచ్చినందుకు ఓర్వలేక. కక్షపూరితంగా రాజకీయంగా దెబ్బతీయడానికి మానసికంగా అనేక రకాలుగా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయిస్తూ బంగ్లాని కూడా ఖాళీ చేయిస్తూ అనేక రకాల ఇబ్బందికి గురి చేశారు బిజెపి పార్టీ చాలా దుర్మార్గానికి పాల్పడింది దీన్ని కాంగ్రెస్ పార్టీ నుండి ఖండిస్తున్నాం సుప్రీంకోర్టు తీర్పును స్వాగతము. చేస్తూ హర్షం వ్యక్తం చేసి మిఠాయిలు పంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.నంబరాలు చేసుకున్నాము ఎప్పటికైనా నీతి నిజాయితీ ధర్మము. న్యాయము గెలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నుండి భావిస్తున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్ జంపారంగి వెంకట్ బాబు పాచిపెంట చిన్నస్వామి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయాల ముందు ఏపీటీఎఫ్ ధర్నా

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): గత నెలలో సుమారు 55 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు జరిగాయి. వీరిలో అనేకమంది రీపోర్టు ద్వారా నర్సుబాటు చేయబడ్డారు. వందలాది పాఠశాలలలో హెడ్మాస్టర్ పోస్టు రద్దు చేయబడింది. ఆ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నెలవారీ జీతాలు కూడా ఇంకా చెల్లింపలేదు. రాష్ట్రంలో కొత్తగా ఎంఈఓ - 2 పోస్టులు మంజూరు చేసి నియామకాలు జరిగాయి. వారికి కూడా జీతాలు చెల్లించడానికి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నవి అని ఏపీటీఎఫ్ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ మరియు ప్రధాన కార్యదర్శి బల్ల సుభాష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

సుమారు రెండు నెలలు కావస్తున్న ప్రభుత్వము పై సమస్యలను పరిష్కరించకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్య విధానాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అని తహసిల్దార్ కార్యాలయాల ఎదుట తేదీ.05-08-2023 నాడునిరసన ప్రదర్శన చేయుటకు నిర్ణయించిందని తెలిపారు.తే. ఇకనైనా. వెంటనే అన్ని సమస్యలు పరిష్కరించి ఉపాధ్యాయులకు, ఎంఈఓ-2లకు జీతాలు తక్షణం చెల్లించాలని కోరుతూ జిల్లాలోని అన్ని తాసిల్దార్ కార్యాలయాల ముందు చేపడుతున్న ఈ నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలియజేయాలని ఏపీటీఎఫ్ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ మరియు ప్రధాన కార్యదర్శి బల్ల సుభాష్ బాబు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

50 ఏళ్లు వయసు దాటిన పోలీసులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆర్మ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కైలాసగిరి నందు శుక్రవారం స్టాఫ్ పరేడ్ సందర్భంగా, జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విచ్చేసిన సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు సారథ్యంలో పరేడ్ కమాండర్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో సిబ్బందితో ఎస్పీ కి గౌరవ వందనం చేశారు. పరేడ్ ను సమీక్షించి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ కృష్ణ మాట్లాడుతూ ఆర్మ్ రిజర్వ్ పోలీసులు విధి నిర్వహణలో వివిధ రకాల బందోబస్తు విధులు నిర్వహించేటప్పుడు సిబ్బంది సంయమనం, అప్రమత్తతో విధులు నిర్వహిస్తూ, ఎలాంటి పరిస్థితులు ఎదురైన ఓర్పు, సహనంతో పరిస్థితులను చక్కదిద్దాలన్నారు.50 ఏళ్ళు వయసు దాటిన పోలీసులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇప్పటికే జిల్లా పోలీసు లకు సుమారు 200 మందికి పైగా వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు ప్రైవేట్ ఆస్పత్రిలో ఉచితంగా నిర్వహించడం జరిగిందని, వైద్యులు సూచించిన మందులు, చికిత్స పొందుతూ ఆరోగ్యంగా ఉండాలన్నారు.జిల్లా ఎస్పీ ఆర్మ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది గ్రేహౌన్డ్ ఏని సానుకూలంగా స్పందించి తగు చర్యలు నిమిత్తం ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ పి.నాగేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, వెంకట్రావు, సతీష్ మరియు అరవింద్ కిషోర్, అర్ఎస్సైలు ఆదినారాయణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏ.పి.ఓ సురేష్ కు వీడ్కోలు

పార్వతీపురం: పార్వతీపురం ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ఎ. సురేష్ కుమార్ కు శుక్ర వారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ ముఖ్య అతిథిగా హాజరై దుశ్శాలువ, పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. సురేష్ బదిలీపై శ్రీశైలం ఐటిడిఎకు వెళుతున్నారు. సురేష్ మంచి పేపలు అందించారని ప్రాజెక్టు అధికారి ప్రశంసించారు.

నూతన ఏపిఓగా మురళీధర్ బాధ్యతలు స్వీకరించారు. మురళీధర్ శ్రీశైలం ఐటిడిఎ నుండి బదిలీపై వచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఎ అధికారులు ప్రసాద్, శ్రీనివాస రావు, తిరుపతి రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక గృహప్రవేశాలకు జగన్ రాక

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన నేపథ్యంలో సామర్లకోట లేఅవుట్‌లో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొనేందుకు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల చివరి వారంలో జిల్లా పర్యటనకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయడంలో భాగంగా శుక్రవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, హౌసింగ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీ జ.లక్ష్మీషాలతో కలిసి కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎన్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ సామర్లకోట అర్బన్ లబ్ధిదారులకు కేటాయించిన ఈటీసీ సమీపంలోని లేఅవుటును సందర్శించారు. కాలనీలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా ఇంటి పట్టాపొంది ప్రభుత్వ సహకారంతో ఇంటి నిర్మాణం పూర్తిచేసుకొని నివసిస్తున్న బొబ్బర పద్మ గృహాన్ని ఈ సందర్భంగా అధికారులు సందర్శించారు. అనంతరం లేఅవుట్ సమీపంలోని జూనియర్ కళాశాలలోని సభా వేదిక ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆపై పెద్దాపురం మండలం, జ.రాగంపేట రోడ్‌లోని హెలిప్యాడ్ నిమిత్తం ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక డీఎన్ఆర్ ఫంక్షన్ హాలులో అజయ్ జైన్, లక్ష్మీషా, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు గృహ నిర్మాణం, రెవెన్యూ, మునిసిపల్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మెప్మా తదితర శాఖల అధికారులతో చర్చించారు. లేఅవుట్‌లో మొత్తం మంజూరైన ఇళ్లు, పూర్తయిన ఇళ్లు, నిర్మాణంలో ఉన్న ఇళ్లు, రహదారులు, డ్రెయినేజ్, విద్యుత్, తాగునీరు, ఓపెన్ స్థేస్‌లో హరిత విస్తీర్ణం పెంపు, స్మశాన ద్వారం, సైలాన్ తదితర అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి సామర్లకోట లేఅవుట్‌లో గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్నందున పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. లేఅవుట్‌ను పరిశీలించడం జరిగిందని.. ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ మంచి నీటి కనెక్షన్ ఇవ్వడం జరిగిందని.. విద్యుత్ సౌకర్యం, వీధి దీపాల సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. రహదారి పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని.. అదే విధంగా ఖాళీ స్థలంలో మొక్కలు నాటి, హరిత విస్తీర్ణాన్ని పెంచనున్నట్లు కలెక్టర్ కృతికా శుక్ల తెలిపారు.

దొర అనండంగా ఉంది: దవులూరి దొరబాబు

గౌరవ ముఖ్యమంత్రి సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు వస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద నియోజకవర్గంలో 20 వేల పరకు పట్టాలు అందించే అవకాశం లభించిందని.. ఇప్పుడు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న సమయంలో గృహ ప్రవేశాల కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి ఇక్కడకు వస్తున్నందుకు ఆనందంగా ఉందని దొరబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ జి.పీరేశ్వర ప్రసాద్, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, మెప్మా పీడీ బి.ప్రియంవద, కాకినాడ డీఎల్‌డీవో ఏ.నారాయణ మూర్తి, సామర్లకోట కమిషనర్ రామారావు, రెవెన్యూ, గృహ నిర్మాణం, మునిసిపల్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

నేషనల్ రూర్బన్ మిస్సన్ పనులను పరిశీలించిన జడ్పీ సీఈఓ

విజయనగరం: నేషనల్ రూర్బన్ మిస్సన్ లో భాగంగా గరివిడి మండలంలో చేపట్టిన పనులను జిల్లా పరిషత్ సీఈవో రాజ్ కుమార్ పరిశీలించారు. శుక్రవారం గరివిడి మండలంలో పర్యటించిన ఆయన తాటిగూడ, కె. పాలవలస, చంద్రపురం గ్రామాల్లో జరుగుతున్న పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. నిర్ణీత సమయం లోగా పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ రాజ్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వర్షాకాలంలో పానీ పూరీ తినకూడదు

పానీ పూరీ అంటే ఇష్టపడని వారు బహు అరుదు. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఇష్టపడే ఈ పానీ పూరీని ముఖ్యంగా యువత మరింత ఇష్టంగా తింటారన్న సంగతి తెలిసిందే.. అందుకే సాయంత్రం అయితే చాలు స్టూడెంట్స్, ఉద్యోగస్తులు అందరూ పానీ పూరీ బండి దగ్గరకు క్యూ కడతారు.

పానీ పూరీ అంటే ఇష్టపడని వారు బహు అరుదు. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఇష్టపడే ఈ పానీ పూరీని ముఖ్యంగా యువత మరింత ఇష్టంగా తింటారన్న సంగతి తెలిసిందే.. అందుకే సాయంత్రం అయితే చాలు స్టూడెంట్స్, ఉద్యోగస్తులు అందరూ పానీ పూరీ బండి దగ్గరకు క్యూ కడతారు. అయితే గోల్ గప్పా అతిగా తినడం వలన అనర్థాలున్నాయన్న సంగతి తెలుసా..!

పానీ పూరిని చింతపండు రసంతో కలిపి ఇస్తారు. ఇలా చింతపండు నీరు తాగడం వల్ల పేగులపై ఒత్తిడి పడుతుంది. రెగ్యులర్ గా పానీ పూరీని తినడం వలన పెద్దపేగులో హనికరమైన బ్యాక్టీరియా ఏర్పడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

సాయంత్రం వేళ ఏదైనా తినాలని పిస్తే ఎక్కువ మంది దృష్టి స్ట్రీట్ ఫుడ్ వైపు దృష్టి వెళ్తుంది. పానీ పూరీ, చాట్, సమోసా చాట్ వంటి వాటిని తినడానికి ఆసక్తిని చూపిస్తారు. అయితే ఎక్కువ మంది ఇష్టంగా తినేది పానీ పూరీ అనడంలో సందేహం లేదు.

వర్షాకాలంలో పానీ పూరీ తినడం సరికాదని అందరికీ తెలుసు. అయితే వర్షాకాలంలో నీరు కలుషితమవుతుంది. పానీ పూరీలో ఉపయోగించే నీటితో కడుపు ఇన్ఫెక్షన్, అతిసారం వచ్చే అవకాశం ఎక్కువగా పెరుగుతుంది. కనుక పానీ పూరీని వర్షాకాలంలో తినకుండా ఉండడం మంచిది.

పానీ పూరీ కూరలో ఉపయోగించే బంగాళదుంపలను తిందే షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. అంతేకాదు నూనెలో వేయించిన పూరిని ఎక్కువగా తిందే శరీరంలో చెడు కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. క్యాన్సర్‌కు కారకంగా మారుతుంది.

పానీపూరిలో సోడియం ఎక్కువగా ఉంటుంది. కనుక పానీపూరికి వృద్ధులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, అధిక రక్తపోటు ఉన్నవారు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

చాలా చోట్ల గ్లౌజులు వేసుకోకుండానే పానీ పూరిని అమ్ముతూ ఉంటారు. దీంతో పానీపూరీ అమ్మేవారి చేతిలో ఏదైనా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ఉంటే.. అలాంటి పానీపూరీని తిన్నవారికి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఎక్కువ.

థైరాయిడ్ తగ్గిందని మందులు మానేశారా..



థైరాయిడ్.. నూటికి 80 శాతం మందిని వేధిస్తున్న సమస్య. ఇది వంశపారంపర్యంగా సంక్రమించే వ్యాధి కాదు. శరీరంలో కొన్ని హార్మోన్ల లోపం కారణంగా తలెత్తే సమస్య. కొందరు థైరాయిడ్ కారణంగా విపరీతంగా బరువు పెరిగితే.. కొందరు అదేరీతిన బరువు తగ్గుతారు. థైరాయిడ్ కు పరగడుపునే చేసుకునే ట్యాబ్లెట్ చాలా ముఖ్యమైనది. దీనిని ఒక్కరోజు మరిచిపోయినా.. ఆరోజు దినచర్యల్లో చాలా మార్పులు వచ్చేస్తాయి. చేసే పనిపై దృష్టిసారింపలేరు.

థైరాయిడ్ ను తగ్గించుకునేందుకు రకరకాల మెడిసిన్స్ వాడుతుంటారు. అది కొంచెం కంట్రోల్ అయిందనగానే చాలా మంది కేర్ తీసుకోవడం మానేస్తారు. ఫలితంగా అనూహ్యంగా బరువు పెరగడం, అలసట ఎక్కువగా ఉండటం, మాట్లాడేటపుడు ఆయాసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఆకలి మందగించడం వంటి సమస్యలు ఎదురవుతాయి.

అంతేకాదు.. మహిళల్లో పీసీఓడీ పెరగడం, నరాల వాపులు, ఎక్కువ దూరం నడవలేకపోవడం, విపరీతమైన నడుం నొప్పి, పడుకుని లేవగానే ముఖం ఉబ్బిపోవడం, అధిక నిద్ర, థైరాయిడ్ గ్రంథి పరిమాణం పెరగడం వంటి అనూహ్య మార్పులు చోటుచేసుకునే ప్రమాదం ఉంది. అందుకే థైరాయిడ్ కంట్రోల్ అయిందని.. వైద్యుల సూచనలు, సలహాలు తీసుకోకుండా మీకు మీరుగా మందులను వాడటం ఆపవద్దని నిపుణులు సూచిస్తున్నారు. అలా చేస్తే తగ్గిన రోగాన్ని చేజేతులా మళ్లీ ఆహ్వానించిట్లే అవుతుందని చెబుతున్నారు.

ఈ 5 ఆహారాలను ప్రెషర్ కుక్కర్‌లో ఉడికిస్తున్నారా..?

వంట చేసే విషయంలో కొన్ని నియమాలు పాటించాలి. సాధారణంగా కొన్ని పదార్థాలను ఉడకబెట్టాలంటే చాలా మంది ప్రెషర్ కుక్కర్‌ను ఎంచుకుంటారు. ఎందుకంటే వాటిలో అయితే త్వరగా ఉడికిపోతాయి. అందుకే వాటిని ఎంచుకుంటారు. ఆహారాన్ని త్వరగా లేదా తక్కువ సమయంలో వండాలంటే మనం తరచుగా ప్రెషర్ కుక్కర్ సహాయం తీసుకుంటాం. అందులో మీకు ఇష్టమైన ఆహారాన్ని సులభంగా వండుకోవచ్చు. అయితే, ప్రెషర్ కుక్కర్‌లో వండకుండా ఉండేందుకు కొన్ని ఆహారాలు ఉన్నాయి. ఎందుకంటే అవి ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిజానికి వంట అనేది ఒక కళ మాత్రమే కాదు.. సైన్స్‌కు సంబంధించినది కూడా. ఈ రోజు మనం వంట చేయడం వెనుక ఉన్న సైన్స్ గురించి మాట్లాడుతాము. సైన్స్ ప్రకారం.. మనం ప్రెషర్ కుక్కర్‌లో ఆహారాన్ని వండకూడదు.

ఆకు కూరలు: ఆకుకూరలు, బచ్చలికూర, కాలే, కొల్లార్డ్ గ్రీన్ వెజిటేబుల్స్‌లో నైట్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. అలాగే అది అధిక ఉష్ణోగ్రత వద్ద ఉన్నప్పుడు, అందులో విషపూరిత నైట్రోసమైన్ మొత్తం పెరుగుతుంది. నైట్రేట్‌లు ఎక్కువగా ఉండటం వల్ల ప్రెజర్ కుక్కర్‌లో ఈ కూరగాయలను ఉడికించడం మంచిది కాదని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది వేడి కారణంగా నైట్రోసమైన్‌ల ప్రమాదాన్ని పెంచుతుందని అంటున్నారు.

అన్నం: ఇక బియ్యం తరచుగా వేడి ఉష్ణోగ్రతలో వండుతారు. దీన్ని సరిగ్గా ఉడికించి తినకపోతే అది మీ ఆరోగ్యానికి హనికరం. ప్రెషర్ కుక్కర్‌లో అన్నం వండేటప్పుడు పరిమాణంపై శ్రద్ధ వహించడం ఎంతో ముఖ్యం.

బీన్స్: బీన్స్‌లో లెక్టిన్ ఉంటుంది. ఇది చాలా విషపూరితమైనది. సరిగ్గా ఉడికించకపోతే కడుపు సమస్యలు వస్తాయి. ఈ ప్రత్యక్ష ఆహారం శరీరానికి ప్రమాదకరం. ప్రెషర్ కుక్కర్‌లో ఉడికించడం వల్ల అది విరిగిపోతుంది. దీని కారణంగా కడుపు సమస్యలు తలెత్తుతాయి.

పాల ఉత్పత్తులు: పాలు, పెరుగు, పనీర్ వంటి తినే పదార్థాలను పొరపాటున కూడా ప్రెషర్ కుక్కర్‌లో వండకూడదు. అదే సమయంలో ఇది దాని రుచిని కూడా చాలా వరకు ప్రభావితం చేస్తుంది.

ఫ్రూట్స్: యాపిల్, బేరిపండ్లను పొరపాటున ప్రెజర్ కుక్కర్‌లో ఉడికించవద్దు. ఎందుకంటే దాని పోషణ పూర్తిగా వృధా అవుతుంది. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఆహార పదార్థాల విషయంలో కొన్ని నియమాలను పాటించడం ఎంతో ముఖ్యమని అంటున్నారు. అనారోగ్యం తెచ్చుకోకుండా ఆరోగ్యంగా ఉండేందుకు జీవన శైలిలో మార్పులు చేసుకోవడం తప్పని సరి. ఆహార పదార్థాలలో పోషకాలు బయట కు వెళ్లిపోకుండా ఉండేందుకు తగు జాగ్రత్త లు తీసుకోవాలి. లేకపోతే పోషకాలు లేకుండా అనారోగ్యం సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నారు.

పుదీనాతో జీర్ణక్రియ సమస్యలు పరార్!

పుదీనా.. దీనిని Spearmint లేదా Mint Leave అని కూడా పిలుస్తారు. సాధారణంగా దీనిని బిర్యానీలో లేదా ఇతర మాంసాహార వంటకాల్లో ఎక్కువగా వాడుతారు. కానీ పల్లెటూళ్లలో చూస్తే ఇప్పటికీ ఈ ఆకుతో పచ్చడి చేసుకుని తింటారు. అలాగే ఇప్పుడు సలాడ్స్, డెజర్ట్ లోనూ దీనిని వాడుతున్నారు. ఇంత ప్రాముఖ్యం పొందిన పుదీనాలో ఎన్ని పోషకాలున్నాయో, ఏమేమి ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసుకుందాం. పుదీనాని ఇది ముఖ్యంగా జీర్ణక్రియ సంబంధిత సమస్యలపై అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది.

100 గ్రాములు పుదీనా ఆకుల్లో 70 కాలరీలు ఉంటాయి. సోడియం 31 మిల్లీగ్రాములు, పొటాషియం-569 మిల్లీగ్రాములు, కార్బోహైడ్రేట్లు 15 గ్రాములు, డైటరీ ఫైబర్లు-8 గ్రాములు, ప్రొటీన్లు -3.8 గ్రా ఉంటాయి.

అంతేకాదు.. విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ బి6, ఐరన్ లతో పాటు.. కాల్షియం, మెగ్నీషియం, మాంగనీస్, ఫోలేట్ కూడా లభిస్తాయి.

కంటిచూపు మెరుగ్గా ఉండేందుకు కావలసిన విటమిన్ సి పుదీనాలో పుష్కలంగా ఉంటుంది.

పుదీనా ఆకుల్లో ఉండే మెంథాల్ అనే పదార్థం మిశ్రమం ఇరిటేబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబిఎస్) నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. ఐబిఎస్ అనే సమస్య ఉన్నవారికి కడుపునొప్పి, ఉబ్బరం, గ్యాస్, అకస్మాత్తుగా విరేచనం అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

నోటి దుర్వాసనను తగ్గించడంలో పుదీనా బాగా పనిచేస్తుంది. రోజూ ఉదయాన్నే నాలుగైదు పుదీనా ఆకులను నమలడం ద్వారా నోటి దుర్వాసనను పోగొట్టుకోవచ్చు.

ఇందులో ఉండే కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు రాలే సమస్యను తగ్గించడంతో పాటు చుండ్రును కూడా నివారిస్తుంది.

అవిసె గింజలు బరువు తగ్గడానికి సహాయపడతాయి

అవిసె గింజలు.. నూటికి 70 శాతం మంది దీనికోసం పోరాడుతున్నారు. జిమ్ లు, రకరకాల డైట్ లను పాటించడంతో పాటు.. కొన్నిరకాల మెడిసిన్లు కూడా వెయిట్ లాస్ కు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. నేచురల్ వెయిట్ లాస్ చేరుతో.. కొన్నిరకాల షేక్స్ కూడా మార్కెట్లో ఉన్నాయి. డైట్ పరకూ ఓకే కానీ.. బరువు తగ్గడానికి మందులు వాడటం, మార్కెట్లలో వచ్చే షేక్స్ తాగడం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. బరువు ఎంత వేగంగా పెరుగుతామో.. తగ్గడానికి అంతకి మూడు నాలుగింతల నమయం ఖచ్చితంగా పడుతుంది. పెరిగినంత ఈజీగా బరువు తగ్గడం చాలా కష్టం. సులభంగా బరువు తగ్గాలనుకునేవారు ఇప్పుడు చెప్పే వెయిట్ లాస్ డ్రింక్ ను ఎలాంటి అనుమానం లేకుండా మీ డైట్ లో చేర్చుకోవచ్చు.

ఈ డ్రింక్ తయారు చేసుకోవడానికి ముఖ్యంగా కావలసినవి:

అవిసె గింజలు, ధనియాలు, రెండు యాలకులు, ఒక నిమ్మకాయ, తేనె.

తయారీ విధానం: -ముందుగా ఒకటిన్నర గ్లాస్ నీళ్లను వేడి చేసి.. 1/2 టీ స్పూన్ అవిసె గింజలు, ఒక స్పూన్ ధనియాలు, కచ్చా పచ్చాగా దంచిన రెండు యాలకులు వేయాలి. అవన్నీ నీటిలో మరుగుతూ ఉండగా.. ఒక నిమ్మకాయను గుండ్రని ముక్కలుగా తరిగి వేయాలి.

-ఈ మిశ్రమాన్ని ఒక గ్లాసు నీరు అయ్యేంతవరకూ మరిగించాలి. ఈ తర్వాత ఒక గ్లాస్ లో నీటిని వడగట్టుకుని ఒక స్పూన్ తేనె కలిపి గోరువెచ్చగా ఉండగానే తాగాలి. ఉదయం పరగడుపున, రాత్రి ఆహారం తిన్నతర్వాత ఈ పానీయాన్ని రోజుకు రెండుగ్లాసులు తాగితే సులభంగా బరువు తగ్గొచ్చు.

ఉదయం, రాత్రికి కలిపి ఒకేసారి ఈ పానీయాన్ని తయారు చేసుకోవచ్చు. రాత్రివేళ తాగేముందు సన్నని మంటపై వేడిచేసి తాగితే సరిపోతుంది. సుగర్ వ్యాధి ఉన్నవళ్లు తేనెను తీసుకోకపోవడం చాలా మంచిది.

-శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించడంలో అవిసెగింజలు సహాయపడుతాయి. అలాగే ధనియాలు కడుపు ఉబ్బరం, అజీర్తి, గ్యాస్ సమస్యలను తగ్గిస్తాయి. యాలకులు మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంతో పాటు.. చిరుతిళ్లు తినాలన్న కోరికలను తగ్గిస్తాయి. నిమ్మకాయల్లో ఉండే పులుపు (విటమిన్ సి) శరీరానికి ఇమ్యూనిటీని ఇస్తుంది.

ఉక్కులాంటి ఎముకల కోసం కాత్తిమీర టీ.. ..

ఆరోగ్యాన్ని కాపాడడంలో కూరల్లో ఉపయోగించే కరివేపాకు, కొత్తిమీరకు ప్రముఖ స్థానం ఉంది. ముఖ్యంగా కొత్తిమీరలోని పోషకాలు, ఔషధ లక్షణాలు శరీరానికి చాలా అవసరమైనవిగా ఉంటాయి. అయితే కొత్తిమీర లాగానే దానితో చేసిన టీ కూడా ఆరోగ్య సంరక్షణలో మెరుగ్గా పనిచేస్తుంది. కొత్తిమీర టీలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి వంటి పోషకాలు ఉన్నందున ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడగలిగే శక్తిని కలిగి ఉంటుంది. అసలు కొత్తిమీరతో ఏయే ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

ఎముకల పటిష్టం: కొత్తిమీరలో కాల్షియం, ఫాస్పరస్ అధికంగా ఉన్నందున ఎముకలను బలోపేతం చేయడంలో కూడా ఇది ఉపయోగకరమవుతుంది.



రక్త ప్రసరణ: కొత్తిమీర టీలోని ఐరన్ మన శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపడేలా చేస్తుంది. అలాగే రక్తహీనత ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

బరువు తగ్గడం: బరువు తగ్గాలనుకునేవారికి కూడా కొత్తిమీర టీ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులోని ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి బరువు తగ్గేలా చేస్తుంది.

రోగనిరోధక శక్తి: విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లను కలిగిన కొత్తిమీర టీ రక్తంలోని ల్యూకోపైట్లు ఉత్పత్తిని ప్రోత్సాహిస్తుంది. ఫలితంగా శరీర రోగనిరోధకశక్తి మెరుగుపడి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుంది.

క్యాన్సర్ నిరోధిని: యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు , కెరోటినాయిడ్లను పుష్కలంగా కలిగిన కొత్తిమీర టీ క్యాన్సర్ కణాలను విధ్వంసం చేసి ఈ ప్రాణాంతక వ్యాధిని నిరోధిస్తుంది.

రోజూ గుప్పెడు పొద్దుతిరుగుడు విత్తనాలు తింటే ఎన్ని పోషకాలో!

పొద్దుతిరుగుడు పువ్వుల గురించి తెలియని వారుండరు. అలాగే పొద్దుతిరుగుడు పువ్వుల నుంచి తీసిన ఆయిల్ తో మనం అనేక రకాల వంటలను తయారు చేసుకుంటుంటాం. సన్ ఫ్లవర్ ఆయిల్ కంటే.. సన్ ఫ్లవర్ సీడ్స్ ను తినడం ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. పీటిని డైరెక్ట్ గా తినడం కంటే.. వేయించి లేదా.. నీటిలో నానబెట్టి తినడం ఆరోగ్యానికి మంచిది. ఎన్నో పోషకాలుండే సన్ ఫ్లవర్ సీడ్స్ తినడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి మేలు జరుగుతుందో తెలుసుకుందాం.

ఒక పావుకప్పు సన్ ఫ్లవర్ సీడ్స్ లో 205 క్యాలరీల శక్తి ఉంటుంది. వీటిలో ప్రొటీన్ 5.7గ్రా, కొవ్వు 18గ్రా, కార్బోహైడ్రేట్లు 7 గ్రా, ఫైబర్ 4 గ్రాములు ఉంటాయి. అలాగే విటమిన్ బి1, నైట్రోఫ్లావిన్, నియాసిన్, పాంటోథెనిక్ యాసిడ్, విటమిన్ బి6, విటమిన్ ఈ, ఐరన్, కాపర్, ఫొలేట్స్, సెలీనియం, జింక్, మెగ్నీషియం, పాస్పరస్, మాంగనీస్, పొటాషియం వంటి అనేక ఖనిజాలు, లవణాలు ఉంటాయి.

రోజూ ఒక గుప్పెడు పొద్దుతిరుగుడు విత్తనాలు తింటే.. బీపీ కంట్రోల్ అవుతుంది. గుండెజబ్బులు త్వరగా రాకుండా ఉంటాయి. అలాగే వీటిలో ఉండే ఫోలేట్స్ మగవారిలో సంతానోత్పత్తి సామర్థ్యం పెంచుతుంది.

శరీరంలో వాపు, మంట నుంచి ఉపశమనం ఉంటుంది. వీటిలో ఉండే విటమిన్ ఈ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించడంలో తోడ్పడుతాయి.

నన్ ఫ్లవర్ సీడ్స్ లో ఉండే జింక్, సెలీనియం వంటి పోషకాలు, ఖనిజ లవణాలు రోగనిరోధక వ్యవస్థను పెంచుతాయి. శరీరంలో ఇన్ఫెక్షన్లపై పోరాడేందుకు, ఇమ్యూనిటీని పెంచేందుకు సెలీనియం అద్భుతశక్తిగా పనిచేస్తుంది.

థయామిన్ గా పిలిచే విటమిన్ బి1 శరీరంలో ఆహారాన్ని శక్తిగా మార్చి.. నీరసాన్ని, అలసటను తగ్గిస్తుంది.

నన్ ఫ్లవర్ సీడ్స్ లో ఉండే హెల్తీ కొలెస్ట్రాల్.. శరీరంలో పేరుకున్న చెడు కొవ్వును కరిగించి అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచి.. తరచూ గుండెజబ్బుల బారిన పడకుండా కాపాడుతుంది.

రోగనిరోధక శక్తి పెరగాలంటే అరటిపండు తినాలి

వర్షాకాలం వచ్చిందంటే చాలు.. పెద్ద ఎత్తున సీజనల్ వ్యాధులు వస్తుంటాయి. ముఖ్యంగా కండ్లకలక, జలుబు, మోషన్స్.. ఇలా చాలా వస్తుంటాయి. వీటిని తగ్గించుకోవడానికి అస్పత్రులు చుట్టూ తిరగడం కంటే రాకముందే జాగ్రత్త పడడం చాలా మంచిది.

ముఖ్యంగా ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సమయంలో మాంసాహారం తీసుకున్నా చాలా మందికి పడదు. డైజెస్ట్ కూడా సరిగ్గా అవ్వదు. కడుపు నొప్పిగా ఉంటుంది. అందుకే సులువుగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం చాలా మంచిది.

అరటి పండు చాలా మంచిది. వర్షాకాలంలో అరటి పండు తినడం వల్ల అజీర్తి వంటి సమస్యలు దూరం అవుతాయి. పొట్టకి చాలా హాయిగా ఉంటుంది. అరటి పండు తినడం వల్ల ఎన్ని రకాల బెనిఫిట్స్ ఉంటాయి. ఇవి చర్మాన్ని కూడా కాపాడతాయి. అరటి పండ్లలో కార్బో హైడ్రేట్స్ అత్యధికంగా ఉంటాయి. పిండి పదార్థాలు ఉన్న ఆహారం తీసుకుంటే శరీరానికి కావాల్సిన శక్తి మెండుగా అందుతుంది. ఉదయాన్నే పీటిని తినడం వల్ల శక్తి వస్తుంది.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది: అరటి పండ్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పొటాషియం రక్తపోటును తగ్గిస్తుంది. అంతే కాకుండా దీన్ని తీసుకోవడం వల్ల స్ట్రోక్ వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. వర్షాకాలంలో జీర్ణ సమస్యలు ఎక్కువగా వస్తాయి. తీసుకున్న ఆహారం జీర్ణం కాకపోవడం వల్ల కడుపులో మంట, కడుపు నొప్పి వస్తుంది. అలాగే అరటి పండ్లలోని పెక్టిన్ అనే ఫైబర్ జీర్ణక్రియని మెరుగ్గా చేసి కడుపు నొప్పి, విరేచనాలకి ట్రీ ట్ మెంట్ గా వాడవచ్చు.

రోగనిరోధక శక్తిని పెంచి రోగాలను దరిచేరనీయదు: అలాగే రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ అరటి పండు ముందు ఉంటుంది. అరటి పండులో విటమిన్ బీ6, మెగ్నీషియం, పొటాషియం, ఇమ్యూనిటీని పెంచుతాయి. ఈ వర్షాకాలంలో రకరకాల వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉన్నందున.. వాటి నుంచి బయట పడాలంటే కచ్చితంగా రోగనిరోధక శక్తి ఎక్కువగా కావాల్సిందే. అయితే అరటి పండ్లను తింటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. శరీరానికి నీరు చాలా అవసరం. వీటిని సరిగ్గా తీసుకోకపోతే ఎన్నో చర్మ సమస్యలు వస్తాయి.

వేసవి కాలం కంటే కూడా వర్షాలమే అరటి తినడం మంచిది: అరటి పండులో 75 శాతం నీరు ఉంటుంది. దీని వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. కొంతమంది సమ్మర్ లో మాత్రమే అరటి పండ్లను తింటారు. కానీ వీటిని వర్షాకాలంలో తినడం మరింత మంచిది. అరటి పండ్లలో విటామిన్లు, మెగ్నీషియం, పొటాషియం, బీ6లు పుష్కలంగా ఉంటాయి. అలాగే విటమిన్ సి కూడా అధికంగా ఉంటుంది. ఇది ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా చర్మాన్ని కాపాడుతుంది. అదే విధంగా అరటి పండు తింటే చర్మం యవ్వనంగా, మెరుస్తూ ఉంటుంది.

ఇన్ని పోషకాలున్నే అరటి పండుకు ఐ లవ్ యూ చెప్పాల్సిందే..! అరటి పండులో ఫేస్ ప్యాక్ కూడా వేసుకోవచ్చు. మరి ఇన్ని లాభాలు ఇచ్చే అరటి పండ్లను మీరు అస్సలే తినకుండా ఉండకూడదు. ఐ లవ్ బనానా.. బనానా..నానా అంటూ ఇష్టంగా లాగించేయాలి. అప్పుడే ఆరోగ్యానికి ఆరోగ్యం. అందానికి అందం మీ సొంతం అవుతుంది.

'మేరీమాటీ మేరాదేశ్'పై విస్తృత ప్రచారం

విజయవాడ, (పీఐబీ): దేశం కోసం ప్రాణత్యాగం చేసిన 'వీరుల'కు నివాళులు అర్పించేందుకు 'మేరీ మాటీ మేరా దేశ్' ప్రచారం

గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు దేశవ్యాప్తంగా జన భాగీదారీ కార్యక్రమాలు నిర్వహణ

గ్రామ పంచాయతీల్లో శిలాఫలకాలు (స్మారక ఫలకాలు) ఏర్పాటు

అమృత వాటిక రూపకల్పన కోసం దేశంలోని మూలమూలల నుంచి మట్టిని దిల్లీకి తీసుకురావడానికి అమృత కలశ యాత్ర

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఇటీవలి 'మన్ కీ బాత్'లో, 'మేరీ మాటీ మేరా దేశ్' ప్రచారాన్ని ప్రకటించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర స్వాతంత్ర్య సమరయోధులను, వారి ధైర్యసాహసాలను గౌరవించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

ఈ ప్రచారంలో భాగంగా, వీరులను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. వీరుల త్యాగాలను గుర్తు చేసే శిలాఫలకాలను గ్రామ పంచాయతీల్లోని అమృత్ సరోవర్‌లకు సమీపంలోని ఏర్పాటు చేస్తారు. 2021 మార్చి 12వ తేదీన ప్రారంభమైన 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'కు ఈ ప్రచారం ముగింపు కార్యక్రమం. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 2 లక్షలకు పైగా కార్యక్రమాలు జరిగాయి, ప్రజలు పెద్ద సంఖ్యలో (జన్ భాగీదారి) పాల్గొన్నారు.

ఈ నెల 9వ తేదీ నుంచి 30వ తేదీ వరకు, 'మేరీ మాటీ మేరా దేశ్' ప్రచారాన్ని గ్రామాలు, బ్లాక్ స్థాయిల్లో స్థానిక పట్టణ సంస్థలు చేపడతాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ కార్యక్రమాలు జరుగుతాయి.

'మేరీ మాటీ మేరా దేశ్' ప్రచారంలో స్వాతంత్ర్య సమరయోధులు, భద్రత బలగాలకు శిలాఫలకాలు ఏర్పాటు చేయడంతో పాటు పంచ ప్రాణ ప్రతిజ్ఞ, వసుధకు వందనం, వీరులకు వందనం వంటి కార్యక్రమాలు ఉంటాయి. గ్రామం, పంచాయతీ, బ్లాక్, పట్టణం, నగరం, మునిసిపాలిటీ ప్రాంతాలకు చెందిన వీరుల త్యాగ స్మారికి వందనం చేసేలా రూపొందించే శిలాఫలకాలను పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు. వాటిపై, దేశం కోసం ప్రాణాలర్పించిన ఆ ప్రాంత వీరుల పేర్లతో పాటు ప్రధాని సందేశం కూడా ఉంటుంది.

దిల్లీలో 'అమృత వాటిక'ను రూపొందించేందుకు 7,500 కలశాలతో దేశం నలుమూలల నుంచి మట్టిని తీసుకెళ్లే 'అమృత కలశ యాత్ర' నిర్వహిస్తారు. 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' నిబద్ధతకు ఈ 'అమృత వాటిక' ప్రతీకగా నిలుస్తుంది.

ప్రజల సామూహిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి (జన్ భాగీదారి) https://merimaatimeradesh.gov.in వెబ్‌సైట్ ప్రారంభించారు. ప్రజలు, మట్టి లేదా ప్రమిదలు పట్టుకుని దిగే సెల్ఫీలను ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. దీనివల్ల, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం, బానిసత్వ మనస్తత్వాన్ని నిర్మూలించడం, మన గొప్ప వారసత్వం గురించి గర్వపడడం, ఐక్యత సంభీభావాన్ని చాటడం, పౌరులుగా విధులను నిర్వర్తించడం, దేశాన్ని రక్షించేవారిని గౌరవించడం వంటి లక్ష్యాలతో ప్రజలు పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేస్తారు. ప్రతిజ్ఞ తర్వాత, ఇందులో పాల్గొన్న వాళ్లు డిజిటల్ ధృవపత్రాన్ని వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్తంగా 'మేరీ మాటీ మేరా దేశ్' ప్రచారం ప్రారంభమవుతుంది. ఆగస్టు 15వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. ఆ తర్వాత, ఆగస్టు 16 నుంచి బ్లాక్, మున్సిపాలిటీ/కార్పొరేషన్, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తారు. ఆగస్టు 30న, న్యూదిల్లీలోని కర్తవ్య పథ్‌లో ప్రముఖుల సమక్షంలో ముగింపు వేడుక జరుగుతుంది. 'మేరీ మాటీ మేరా దేశ్' ప్రచారంలో భాగంగా నిర్వహించే వివిధ కార్యక్రమాల సమాచారం కోసం https://yuva.gov.in పోర్టల్‌ను చూడవచ్చు.

హర్ ఘర్ తిరంగ: గత సంవత్సరం, "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేశారు. ఈ సంవత్సరం కూడా, హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని ఈ నెల 13-15 తేదీల్లో నిర్వహిస్తారు. భారతీయులు ఎక్కడ ఉన్నా, ఆ 3 రోజుల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, తెందాతో సెల్ఫీ దిగి, హర్ ఘర్ తిరంగ వెబ్‌సైట్‌లో (hargartiranga.com) అప్‌లోడ్ చేయవచ్చు.

వంశీ రెడ్డి చేతుల మీదగా బెడ్ హెమ్ రేషన్ పంపిణీ

గాజువాక, (విశాఖ సమాచారం): జీవీఎంసీ 74 వ వార్డు పరిధి సిద్ధేశ్వరం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణీలకు బాలింతలకు ఒక నెలకి సరిపడా బెడ్ హెమ్ రేషన్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్, జల్లా సోషల్ మీడియా కన్వినర్ వంశీ రెడ్డి పాల్గొని ఆయన చేతుల మీదగా అందజేసి మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహార అందిస్తోందని అన్నారు. ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి తీసుకోవడానికి వ్యవసలు పడుతున్న గర్భిణీలకు, బాలింతలకు నేరుగా బెడ్ హెమ్ రేషన్ కింద ప్రతి నెల ఇంటి వద్దకే అందించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణీలు అలాగే బాలింతలు వైద్యుల సూచనలు సలహాలను తూచా తప్పకు పాటించాలని అలాగే అధిక పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని మాతా శిశు వులిద్దరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని చెప్పారు. అంతరం వళ్ళనే ఉన్న ఎంపీపీ స్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మానస, ఏఎన్ఎం ఎం మేరీ, హెచ్ఎం ఎస్ వివి ప్రసాదరావు, టీచర్లు, అంగన్వాడీ కార్యకర్త జ వెంకటలక్ష్మి, సిబ్బంది కనకమహాలక్ష్మి, ఆశా పర్యవేక్షకు, కోన నాయుడు, గొరుసు రామలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి 12 ఆధ్వర్యంలో వైయస్సార్ పోషణ ప్లస్ కిట్ల పంపిణీ

పార్వతిపురం: పార్వతిపురం మన్యం జిల్లా సాలూరు మండలం కురుకుట్టి అంగన్వాడి 1 2 ఆధ్వర్యంలో వైయస్సార్ పోషణ ప్లస్ కిట్లను పంపిణీ చేసి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వంతల ఎండమ్మ ఎంపీటీసీ సుబ్బారావు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మహిళ కోసం ప్రత్యేక పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తుందని.. గర్భిణీలకు బాలింతలకు పోషణ అవసరాలను తెలుసుకొని ముందుగానే అందిస్తుందని.. గిరి శిఖర గ్రామాల్లో గిరిజనులకు కూడా ఇవి అందేటట్లుగా చర్యలు తీసుకుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వైయస్సార్ పోషణ ప్లస్ కిట్లు ను గర్భిణీలు బాలింతలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమా విజయవంతమైందని లబ్ధిదారులంతా ఆనందం వెల్లబుచ్చారు.

కాటన్ మిల్లు పునరుద్ధరించండి

తిరుపతి, (విశాఖ సమాచారం): తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖామాత్యులు పీయూష్ గోయల్‌తో సదరు మంత్రిత్వ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ భేటీలో తిరుపతి కాటన్ మిల్లుతో పాటుగా హస్తకళల సేవా కేంద్రం ఏర్పాటు గూర్చి చర్చించారు. గతంలో జౌళి మంత్రిత్వ శాఖ కాటన్ మిల్లు పునరుద్ధరణ గూర్చి సమాధానం ఇస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖకి సంబంధించిన నీతీ ఆయోగ్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ విభాగంతో సంప్రదించి పునరుద్ధరణకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని తెలియజేసారని అందుకు సంబందించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయనకి చూపిస్తూ దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్న సుమారు 1000 కుటుంబాలకు ఈ మిల్లు జీవనోపాధిని కల్పిస్తున్నదని దయచేసి మిల్లు పునరుద్ధరణకు సహకరించాలని కోరగా అనంతరం నీతీ ఆయోగ్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ నుండి సమాధానం వచ్చిన పిదప దేశం లోని మొత్తం 23 కాటన్ మిల్లుల గూర్చి నిర్ణయం తీసుకొంటామని ఉద్యోగులకి పెండింగ్ లో ఉన్న జీతాలని కూడా ఇస్తామని చెప్పారని ఎంపీ తెలియజేసారు. అలాగే తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలో కలంకారీ పంటి పురాతన ప్రసిద్ధ హస్తకళలను ప్రోత్సహించడం కోసం తిరుపతిలో హస్తకళల సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని, హస్తకళలు మార్కెట్ చేసేందుకు తిరుపతిలో మంచి అవకాశం ఉన్నందున ప్రాధాన్యత ప్రాతిపదికన తమ ప్రతిపాదనలను పరిశీలించవలసిందిగా ఆయనను కోరగా మానుకూలంగా స్పందించారని పరిశీలించి నిర్ణయం తీసుకొంటామని తెలియజేసారు.

ఈ నెల 15న అనకాపల్లి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 15న విద్యార్థుల చిత్రలేఖన ప్రతిభా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి ఆర్ట్స్ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు తమ్మన సుబ్బారావు సిహెచ్ఎస్ రామచంద్ర రావు తెలిపారు. స్థానిక గవరపాలెం పరమేశ్వరి పార్క్ జంక్షన్ వద్దనున్న జగన్నాథం కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో అనకాపల్లి పట్టణం అనకాపల్లి, కసింకోట మునగపాక మండలాల్లో ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు

ఈ నెల 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అనకాపల్లి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం, అనకాపల్లి, కసింకోట, మునగపాక మండలాల్లో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన నియమ నిబంధనలను వెల్లడించారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు రంగులు, బ్రష్ లు, ఇతర అవసరమైన వస్తువులు వారే స్వయంగా తెచ్చుకోవాలని సూచించారు. బొమ్మలు వేసేందుకు డ్రాయింగ్ పేపర్ మాత్రం అకాడమీ వారు అందిస్తారని పేర్కొన్నారు. కాగా ఈ పోటీలను నాలుగు కేటగిరిలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. గ్రూప్ ఏ విభాగంలో ఎల్ కే జి నుంచి రెండో తరగతి వరకు చదువుతున్న చిన్నారులు అర్హులన్నారు. వారికి ఇచ్చిన చిత్రానికి మాత్రమే రంగులు వేయాలని పేర్కొన్నారు. గ్రూప్ బి కేటగిరీలో 3,4,5 తరగతులకు చెందిన విద్యార్థులు వారికి ఇష్టమైన చిత్రాలను వేయవచ్చునని తెలిపారు. గ్రూప్ సి కేటగిరీలో 6,7,8 తరగతులకు చెందిన విద్యార్థులు వినాయక చవితి సంబరాలు, గ్రూప్ డి కేటగిరీలో 9,10 తరగతులకు చెందిన విద్యార్థులు తుఫాన్ బీభత్సం అన్న అంశాలపై చిత్రాలు గీయాలి ఉంటుందని వెల్లడించారు. కాగా గ్రూప్ ఏ లో విద్యార్థులు స్కెచ్ పెన్నులతో రంగులు వేయరాదని తెలిపారు అలాగే పోటీ జరిగే సమయంలో తల్లిదండ్రులు, సహాయకులకు ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. ఎంపికైన చిత్రాలకు ఆగస్టు 15 సాయంత్రం ఐదు గంటలకు మళ్ళ జగన్నాథం కళ్యాణ మండపంలో విజేతలకు బహుమతుల ప్రధానం నిర్వహించనున్నట్లు ఆకాడమీ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది సిహెచ్ఎస్ ఎస్ రామచంద్రరావు తెలిపారు. కాగా కళాభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మోలానా

శ్రీకాకుళం, (విశాఖ సమాచారం): నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే న్యాయవాదులకు, జిల్లా కోర్టు సిబ్బందికి క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మోలానా అన్నారు. శ్రీకాకుళం జిల్లా కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు అధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను జిల్లా జడ్జి ప్రారంభించగా, ఒకటవ అదనపు జిల్లా జడ్జి కే క్రిదేవి క్రీడాజ్యోతిని వెలిగించి న్యాయవాదులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించేందుకు న్యాయవాదులు ప్రతిరోజు వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి శారీరక, మానసిక ఆరోగ్యం అవసరం అన్నారు. స్వాతంత్ర దివోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే న్యాయవాదులు, జిల్లా కోర్టు సిబ్బంది క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు మాట్లాడుతూ న్యాయవాదులే, కోర్టు సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. కబడ్డీ, వాలీబాల్, క్యారం బోర్డ్, క్రికెట్ తదితర క్రీడాంశాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈనెల 14 వరకు నిర్వహించే ఈ పోటీల్లో సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడవ అదనపు జిల్లా జడ్జి పీ భాస్కరరావు, నాల్గవ అదనపు జిల్లా జడ్జి ఎస్ మహేంద్ర ఫణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు ఆర్ సన్యాసి నాయుడు, అడిషనల్ సివిల్ జడ్జి అనురాధ, జూనియర్ సివిల్ జడ్జి కే శారదాంబ, ప్రోటోకాల్ జడ్జి రాజి, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ గేదెల వాసుదేవరావు, సీనియర్ న్యాయవాదులు వాన కృష్ణచంద్, శిష్ట రమేష్, సనపల హరి, బైర దామోదర్, ఏ కృష్ణరాజు, మామిడి క్రాంతి, కే ప్రతాప్ చంద్ర, సముల్ల నరసింహమూర్తి, పివి రమణ దయాల్, ఎస్ విజయకుమార్, కే వినయ్ భూషణ్, కూన అన్నం నాయుడు, గేదెల ఇందిరా ప్రసాద్ కార్యవర్గ ప్రతినిధులు పి రాము, చంద్రమౌళి, భవాని ప్రసాద్, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గడపగడపకు ..

నరసన్నపేట, (విశాఖ సమాచారం): జగనన్న సురక్ష కార్యక్రమంతో గత నెల రోజులుగా ఆగిపోయిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గడచిన కొద్ది రోజులుగా నరసన్నపేటలో ఉత్సాహంగా సాగుతోంది. నియోజకవర్గంలో 143 వ రోజుకు చేరుకున్న ఈ కార్యక్రమం వడివడిగా 150 రోజులకు చేరుకోనుంది. శుక్రవారం నరసన్నపేట టౌన్ లో జరిగిన కళాశాల భవనం నుంచి హనుమాన్ నగర్, బర్మా కాలని, పచేరి కాలని, శ్రీరామ నగర్, జయలక్ష్మి నగర్ లలో మాజీ డిప్యూటీ సీఎం సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ పర్యటించారు. పార్టీ ముఖ్యులంతా పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఇంటింటికి వెళ్లి ప్రజల నుంచి మద్దతు కూడగట్టారు. ప్రభుత్వం తరపున అయా లబ్ధిదారులకు అందిన సాయాన్ని వివరించారు. మేలుకోరే ప్రభుత్వం ఇదేనని, మరోసారి జగనన్న ఆశీర్వదించాలని కోరారు.

నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన త్రాగునీరు

ఆముదాలవలస: ఉపరితల జలాల లభ్యత లేని ప్రాంతాల్లో భూగర్భ జలాలను వినియోగించుకునే లక్ష్యంతో జల జీవన్ మిషన్ కార్యక్రమానికి అంకురార్పణ జరిగిందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం బూర్ల మండలం గుత్తావల్లి గ్రామంలో సుమారు కోటి 14 లక్షలు,లాభం గ్రామంలో సుమారు 69 లక్షలు మరియు నారాయణపురం గ్రామంలో 38 లక్షల అంచనాలతో జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటుచేసిన ఇంటింటికి కులాయి కార్యక్రమానికి సభాపతి తమ్మినేని శంకుస్థాపన చేశారు. ముందుగా గుత్తావల్లి గ్రామంలో సమగ్ర భూ సర్వే పట్టాలను లబ్ధిదారులకు స్పీకర్ తమ్మినేని అందజేశారు అదేవిధంగా లాభం గ్రామంలో గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషకాహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం పెంచడానికి విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారన్నారు.ఇందులో 25 శాతం మహిళలు, వాటి మెంబర్లకు,50 శాతం వెనకబడిన తరగతుల వారికి సభ్యులుగా అవకాశం కల్పించనున్నారని తెలిపారు.వీరికి అవసరమైన శిక్షణ ఇచ్చి తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం,వాటి నమగ్ర వినియోగంపై దృష్టి సారించేలా చూడటమే దీని లక్ష్యం అన్నారు.నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటికి జల జీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించటమే తన లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలో ప్రారంభించిన ప్రతి గ్రామంలోనూ జల జీవన్ మిషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్పేన దీప, జెడ్పీటీసీ బెజ్జపురపు రామారావు, పి ఎ ఎస్ ఎస్ అధ్యక్షులు బాగాది నారాయణ మూర్తి, వైసీ ఎంపీపీ లు బుడుమురు సూర్యారావు,కరణం కృష్ణం నాయుడు, డీ ఈ ఈ బి డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మడి రాంబాబు,స్థానిక నాయకులు బొడ్డేపల్లి నాగరాజు,బొడ్డేపల్లి నారాయణ మూర్తి, బెజ్జపురపు అప్పల నాయుడు,తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది,వాలంటీర్ లు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో మోడీని కలిసిన బండి సంజయ్

న్యూఢిల్లీ : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదిని కలిశారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తరువాత తొలిసారి బండి సంజయ్ ప్రధానిని కలిశారు.

తెలంగాణలో బీజేపీ బలోపేతానికి ఎంతగానో కష్టపడ్డారని బండి సంజయ్ ను మోడీ ఈ సందర్భంగా అభినందించారు.

రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సి ఉన్నందున మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగడంతో పాటు వారి యోగ క్షేమాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారు.

"జగనన్నతో జయ ప్రకాష్ నారాయణ"

ఆప్కాట్ వజ్రోత్సవ వేడుకలకి హాజరైన మాజీ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ.. సీఎం వైఎస్ జగన్‌ని ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా విద్య, వైద్య రంగాల్లో సీఎం వైఎస్ జగన్ తీసుకొచ్చిన సంస్కరణలపై పలుమార్లు ప్రశంసల వర్షం కురిపించిన జయప్రకాశ్ నారాయణ.. ఆప్కాట్ ద్వారా చిన్న, సన్నకారు రైతులకి ప్రభుత్వం అండగా నిలవడాన్ని అభినందించారు.

అందుబాటులో చిరుధాన్యాల ఉత్పత్తులు

నేడు మిల్లెట్ వరల్డ్‌ను ప్రారంభించనున్న మంత్రి బొత్స
జిల్లా పరిషత్ గేటు ప్రక్కనే స్టాల్స్ ఏర్పాటు
సాధికారత దిశగా అడుగులు వేస్తున్న మహిళా సంఘాలు

విజయనగరం: విటమిన్లు, మినరల్స్, ఐరన్, ఫాస్పరస్ లాంటి అత్యంత బలవర్ధక, కీలక పోషక పదార్థాలను అందించి, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే చిరుధాన్యాల ఉత్పత్తులు నేటినుంచి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. జిల్లా పరిషత్ కార్యాలయం ప్రధాన ద్వారం ప్రక్కనే డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమాఖ్య ఏర్పాటు చేసిన మిల్లెట్ వరల్డ్‌ను, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు.

పెరిగిన వినియోగం

ఇటీవల కాలంలో చిరుధాన్యాల వినియోగం గణనీయంగా పెరిగింది. ఈ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిల్లెట్ మహోత్సవాలను నిర్వహించి ప్రచారం చేయడం తదితర కారణాలతో, ప్రజల దృష్టి చిరుధాన్యాల వినియోగంవైపు మళ్ళింది. టైప్-2 మధుమేహం, బిపి, ఒబేసిటీ, బ్రెస్ట్ కేన్సర్, కోలన్ కేన్సర్, గుండె జబ్బులు గ్యాస్ట్రిక్ అల్సర్ లాంటి వ్యాధుల నియంత్రణకు చిరుధాన్యాలు దోహదం చేస్తాయన్న నిపుణులు సూచనలతో, ఒక్కసారిగా వీటికి డిమాండ్ పెరిగింది. అలాగే ప్రభుత్వం కూడా చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, రేషన్ డిపోల ద్వారా రాగిపిండిని సరఫరా చేస్తోంది. దీంతో రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, అండుకొర్రలు, అరికలు, పరిగెలు, సామలు తదితర చిరుధాన్యాలు, వాటితో చేసిన పదార్థాల వినియోగం గణనీయంగా పెరిగింది. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, డిఆర్‌డిఏ అధ్వర్యంలో జిల్లా సమాఖ్య ఈ స్టాల్‌ను ఏర్పాటు చేసి, సరసమైన ధరకే అందించేందుకు ముందుకు వచ్చింది. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఈ స్టాల్ ఏర్పాటుకు ప్రాంగణంలో స్థలాన్ని ఇచ్చి సహకరించారు.

చిరుధాన్యాల ఉత్పత్తులు

నేడు మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించనున్న మిల్లెట్ వరల్డ్‌లో, శుద్ధి చేసిన చిరుధాన్యాలు, వాటితో చేసిన ఉనుబండారాలు, ఇతర ఆహార పదార్థాలను విక్రయించనున్నారు. ముఖ్యంగా రాగిపిండి, జంతికలు, మురుకులు, మిక్చర్, బెల్లంతో చేసిన కుకీలు, బిస్కెట్లు, రాగి చాక్లెట్లు, తదితర తినుబండారాలను ప్యాకింగ్ చేసి విక్రయిస్తారు. అలాగే మిల్లెట్స్‌తో చేసిన బిరియానీ, పులిహోర, నూడిల్స్, పొంగల్, దోశ మిక్స్, ఉప్మా, మిల్లెట్ రైస్, మిల్లెట్ ఇడ్లీ, కిచిడీ మిక్స్ లాంటి వాటిని కూడా విక్రయించడానికి ప్రణాళిక రూపొందించారు. వీటితోపాటుగా అరకు కాఫీ, రాజ్‌మా, నన్నారి సరబత్, మారేడు సరబత్, జిసిసి సబ్బులు తదితర గిరిజన సహకార సంస్థ ఉత్పత్తులను కూడా ఇక్కడ విక్రయించనున్నారు.

రుచికరమైన పానీయాలు

రుచికరమైన కాఫీ, టి, ఇతర పానీయాలు, ఐస్‌క్రీమ్, బేకరీ ఉత్పత్తులను కూడా అందించేందుకు గాటాస్ సంస్థ సహకారంతో జిల్లా సమాఖ్య ఇక్కడే కాఫీ షాపును కూడా ఏర్పాటు చేస్తోంది. దీనిని కూడా మహిళా సంఘాలే నిర్వహిస్తాయి. ఇక్కడ వివిధ రకాల టీలు, ఫిల్టర్ కాఫీలు, శీతల పానీయాలు, మిల్క్ షేక్‌లు, ఉస్మానియా బిస్కెట్లు, పఫ్‌లు, సమోసా, శాండ్‌విచ్‌లు, చికెన్ శాండ్ విచ్‌లు, బర్గర్‌లు, పిజ్జాలు, ఫ్రెంచ్ ఫ్రైస్, రైస్ బౌల్, మా ఊరి పులావ్, మావూరి కోడి పులావ్ లాంటి ఆహార పదార్థాలను కూడా ఇక్కడ విక్రయిస్తారు.

ఆర్థికాభివృద్ధి దిశగా మహిళా సంఘాలు

పెద్దలతోపాటు పిల్లలకు కూడా చిరుధాన్యాల వాడకాన్ని అలవాటు చేయాలన్న లక్ష్యంతో జిల్లా సమాఖ్య ఈ స్టాల్‌ను ఏర్పాటు చేసింది. దీనివల్ల చిరుధాన్యాల ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులోకి రావడమే కాకుండా, వీటిని పండించే రైతులకు కూడా మంచి ధర లభించనుంది. ఇటీవల కాలంలో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య అన్ని రంగాల్లో తనదైన ముద్రను వేసిందుకు ప్రయత్నిస్తోంది. సమాజాన్ని ప్రభావితం చేసి, మహిళలను చైతన్య పరిచేవిధంగా, పొదుపు సంఘాల మహిళలను భాగస్వాములను చేస్తూ, వారి పెట్టుబడితోనే షాపింగ్ మాల్స్, హోటళ్లు, కేంటీన్లు, పెట్రోల్ బంకులు, వివిధ రకాల విక్రయ శాలలను ఏర్పాటు చేసి, ఆర్థికాభివృద్ధి సాధించడం, తద్వారా మహిళా సాధికారతను సాధించే దిశగా అడుగులు వేస్తోంది. దీనికోసం ప్రతి మండలానికి ఒక ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తోంది. దీనిలో భాగంగానే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రత్యేక మిల్లెట్ వరల్డ్ ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది.

మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారించండి ఆచార్య కేసీ రెడ్డి

(శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): వసతి భవనాల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలి అని ఆర్.జియు.కె.టి, ఐఐఐటి ఛాన్సలర్ ఆచార్య కె.సి.రెడ్డి అన్నారు.

శుక్రవారం ఆర్.జి.యు.కె.టి, ఐఐఐటి కె.సి.రెడ్డి తన పర్యటనలో భాగంగా శ్రీకాకుళం ఎచెర్ల లో ఉన్న ఆర్.జి.యు.కె.టి, ఐఐఐటి సందర్శించారు. యూనివర్సిటీ లో త్రాగునీరు, పరిశుభ్రత, హాస్టల్ తదితర మౌళిక సదుపాయాలు పరిశీలించి. అనంతరం వేటికి చేపట్టిన పనులపై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ వసతి భవనాల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలి. నాణ్యతలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం సంబంధిత శాఖల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారుసందర్భంచి చేపడుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ పర్యటన, సమీక్ష కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు, ఓ.ఎస్.డి సుధాకర్ బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ కోర్ట్ మోహనకృష్ణ చౌదరి,

ఫైనాన్స్ ఆఫీసర్ సల్లాఅసినాయుడు, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ గేదెల రవి, యూనివర్సిటీ పి.ఆర్.ఓ మామిడి పణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలి

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): టిడ్కో ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాధం, కార్యదర్శివర్గ సభ్యులు జి.కొబేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం పరిధిలో నిర్మించిన టిడ్కో ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కె.లోకనాథం, కొబేశ్వరరావు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 2500 లబ్ధిదారుల నుండి దరఖాస్తులను తీసుకొని,డిడిలను కట్టించుకొని సంవత్సరాలు కావస్తున్నా నేటికి ఇళ్లు పంపిణీ చేయకపోవడం అన్యాయమన్నారు. లబ్ధిదారులు ఉన్నా ఇళ్లలకు అద్దెలు, బ్యాంకులకు రుణం వాయిదాలు చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఆగష్టు నాటికి పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రకటన నేటికీ కార్యరూపం దాల్చకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీకి తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియెడల లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.త్రిమూర్తులు, జిల్లా కమిటీ సబ్యులు అడిగర్ల రాజు, తరెల్ల చిరంజీవి పాల్గొన్నారు.

నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీల మహా పాదయాత్ర ప్రారంభం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నాన్ షెడ్యూల్ ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించాలని, అనకాపల్లి జిల్లాలోని ఆదివాసీలకు పాడేరు ఐటిడిఏ సేవలు, ఏజెన్సీ అధికారులు పర్యిస్తాయని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలంటూ శుక్రవారం నర్సీపట్నం పట్ట కలెక్టర్ కార్యాలయం నుండి అనకాపల్లి జిల్లా నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీల పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఆదివాసీ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రేచుకట్ట సింహాచలం జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఈనెల 7వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ముగిస్తుందని, ఈ పాదయాత్రకు ప్రజలందరూ తమ మద్దతు తెలియచేయాలని కోరారు. పాడేరులోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఐటిడిఏను అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలిపి వేయడంతో అనకాపల్లి జిల్లాలోని నాన్‌షెడ్యూల్ ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆదివాసీల భూములను కాజేయడానికి అవినీతిపరులైన కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో కొందరు పోలీసు అధికారుల మద్దతుతో పెద్ద ఎత్తున జిల్లాలో ప్రయత్నం జరుగుతుందని, గత ఏడాది మే నెలలో ప్రత్యేక జిల్లా ఏర్పడిన వెంటనే జూన్ నుండి భూముల పరాధీనం పెద్ద ఎత్తున జిల్లాలో ప్రారంభమైందని, ఆదివాసీలను రక్షించే వారే లేకుండా పోయారన్నారు. చీడికాడ మండలం కోనం శివారు గ్రామమైన గుంటికొండ దొర ఆదివాసీలు తరతరాలుగా సాగు చేస్తున్న ప్రభుత్వ బంజరు భూములోక్కే వెళ్ళవద్దని, ఆ భూములకు పట్టాలు గిరిజన ఇతరులకు ఉన్నాయని నిన్నటి ఆ మండల తహశీల్దార్, అక్కడి పోలీస్ అధికారులు గిరిజనులను హెచ్చరించారని, జిల్లాలో జరుగుతున్న భూపరాయికరణకు ఇది ఒక ఉదాహరణ మాత్రమేనని ఆయన చెప్పారు. ఐటిడిఏ పాలనా కేంద్రం జిల్లా మారిన పాత జిల్లాలోని ఆదివాసీలకు ఐటిడిఏ పని చేస్తుందని, ఐటీడీఏ ఏర్పడినప్పుడు బైలాలో రానిన భౌగోళిక ప్రాంతం మారలేదన్నారు. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా ఆదివాసీలు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారని, కావున ఐటిడిఏల పాలనా కేంద్రాలు జిల్లా సరిహద్దులు మారిన వాటి పరిపాలన పరిధి మారలేదని, ఐటిడిఏ సేవలు యధావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. ఈ సందర్భంగా అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పి.ఎస్.అజయ్ కుమార్ మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ ఆదివాసీ రైతులు చీడికాడ, వి.మాడుగుల, రోలుగుంట, రావికమతం, గొలుగొండ మండలాల్లో ఎదుర్కొంటున్న భూమి సమస్యలపై బాధిత ఆదివాసీలు జిల్లా కలెక్టర్‌తో ముఖాముఖి సమీక్ష జరపాలన్నారు. అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం, గుంటూరు జాతీయ కార్యవర్గ సభ్యులు ఎం.పి.రాందేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని నాన్ షెడ్యుల్ ప్రాంతాలను షెడ్యుల్ ప్రాంతాలలో కలిపే ప్రతిపాదనలను మంత్రి వర్గం ఆమోదించి కేంద్రానికి పెంటనే పంపాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన హక్కుల సంఘం నల్లి కళ్యాణం మాట్లాడుతూ రాష్ట్రంలోని నాన్ షెడ్యూల్డ్ ఆదివాసీల డిమాండ్ల పరిష్కారం కోసం ఆగష్ట్ 14 వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఆదివాసీలందరూ పాల్గని పిలుపునిచ్చారు. నాలుగు రోజుల పాదయాత్ర రోలుగుంట, రావికమతం, చోడవరం మీదుగా అనకాపల్లి చేరుతుందని, ఏడవ తేది సాయంత్రం నాడు అనకాపల్లిలో ఆదివాసీల సంఘీభావ సభ నిర్వహిస్తున్నామని ఇందులో మానవ హక్కుల వేదిక నాయకులు వివిసి.కృష్ణ, ప్రభుత్వ శ్రీకాకుళ ఉద్యమకారులు వెంపటాపు సత్యం కుమార్తె వెంపటాపు భారతి ముఖ్య అతిథులుగా హాజరవుతారని మోహనరావు రాజు ఒక ప్రకటనలో తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ లోకం భాస్కరరావు, కామ్రేడ్ బగత బంగారురావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గౌరికుండ్ వద్ద భారీ ప్రమాదం

కొండ చరియల కింద 12 మంది సజీవ సమాధి?

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రప్రయాగ్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కేదార్ నాథ్ యాత్ర మార్గంలో గౌరికుండ్ వద్ద కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో అక్కడ కొన్ని షాపులు శిథిలాల కింద నేలమట్టం అయినట్లు తెలుస్తోంది. విపత్తు స్పందన దళం వెంటనే రంగంలోకి దిగి సహాయక కార్యక్రమాలు చేపట్టింది. ఈ ప్రమాదంలో సుమారు 10 నుంచి 12 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుని మరణించి ఉంటారని విపత్తు సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఓ అధికారి వెల్లడించారు.

కొండచరియల కింద మూడు షాపుల వరకు చిక్కుకున్నట్లు సమాచారం. గత రాత్రి నుంచి గౌరికుండ్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురవడం ఈ ప్రమాదానికి దారితీసింది. తప్పిపోయిన వారిని గుర్తించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని రుద్రప్రయాగ్ జిల్లా ఎస్పీ డాక్టర్ విశాఖ తెలిపారు. భారీ వర్షాల వల్ల కొండ చరియలు విరిగి పడ్డాయని, మూడు షాపులు వాటి కింద చిక్కుకుపోయినట్లు తమకు సమాచారం అందినట్లు చెప్పారు. 10-12 మంది వరకు చిక్కుకున్నట్లు భావిస్తుండగా, వారి ఆచూకీ ఇంతవరకు లభించలేదని వెల్లడించారు. తప్పిపోయిన వారి పేర్లను సైతం ప్రకటించారు.

కేదార్ నాథ్ ఆలయానికి వెళ్లే మార్గంలో గౌరికుండ్ ఉంటుంది. ఇది కూడా పవిత్ర క్షేత్రమే. పార్వతీ దేవి పేరు మీదుగా గౌరికుండ్ కు ఆ పేరు వచ్చింది. కేదార్ నాథ్ యాత్రికులకు గౌరికుండ్ బేస్ క్యాంప్ గా ఉంటోంది. అంతా కొండల మధ్య నడిచే కేదార్ నాథ్ యాత్ర అత్యంత రిస్క్ తో కూడుకున్నది. చిన్న వర్షానికే ఉన్నట్టుండి భారీ వరద పొటెత్తుతుంది.

జాతీయ స్థాయి వుషూ ఛాంపియన్‌షిప్ పోటీలకు నింజాస్ క్రీడాకారులు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ స్థాయి వుషూ ఛాంపియన్‌షిప్ పోటీలకు నర్సీపట్నం నింజాస్ అకాడమీకి చెందిన ఇద్దరు క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ నెల 6 నుండి 11వ తేదీ వరకు బీహార్లట్ పాట్నా పాటలిపుత్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగు జూనియర్ లెవెల్ నేషనల్ వుషూ ఛాంపియన్‌షిప్ పోటీలకు 54జిల్లల విభాగం లో కరణం జాన్హవి, 60కిజల విభాగంలో విత్తనాల లోకేష్ పాల్గొననున్నారు. వీరు గత నెల శ్రీకాకుళంలో జరిగిన స్టేట్ వుషూలో గోల్డ్ మెడల్స్ సాధించి దీనికి అర్హత సాధించారు. ఏపి టీమ్ కోచ్‌గా నేషనల్ వుషూ రిఫరీలు అయిన వెంకట్, రమ్యలు టీమ్‌తో వెళుతున్నారు. వుషూ కోచ్ వి.ప్రియాంక, నింజాస్ అకాడమి డైరెక్టర్స్ పారుపల్లి శ్రీనివాస్, విజయ్‌కుమార్, సీనియర్ కోచ్ యర్రా శేఖర్ పాల్గనగా నేషనల్‌కి వెళుతున్న క్రీడాకారులను శాప్ కోచ్ అబ్బు అభినందించారు.

హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ ట్రస్ట్‌కు 25 కేజీల బియ్యం వితరణ

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ ట్రస్ట్ ద్వారా పేదలకు, నిరాశ్రయులకు, అనాథలకు నిరంతరంచేస్తున్న సేవ కార్యక్రమంలో భాగంగా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని నర్సీపట్నం శ్రీసత్య షాపింగ్ మాల్ అధినేత కాకి భద్రరాపు, ఆయన కుమారుడు రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి 25కేజీల బియ్యంను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ అధినేత శివ చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షించదగ్గ విషయమన్నారు. భవిష్యత్‌లో ఈ ట్రస్ట్‌కు తమ పూర్తి సహాయసహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న శివను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫర్ పూర్ పీపుల్స్ అధినేత శివతో పాటు సభ్యులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

పురాతన దేవాలయాలు-విశిష్టత

కాలగర్భంలో విష్ణువు విగ్రహం కనుమరుగైంది. క్రీ.శ. 348లో, ప్రధాన దేవుడైన విష్ణువుకు అనుబంధ స్థానాన్ని కలిగి ఉండి, ఆలయంలో చిన్న దేవతగా వినీశేశ్వరుని ఏర్పాటు చేశారు. 7వ శతాబ్దంలో, శైవమతం ప్రబలమైన మతంగా మారింది మరియు వినీశేశ్వరుడు ఆలయ ప్రధాన దేవతగా ఉద్భవించాడు.

అతనికి ప్రాతినిధ్యం వహించే చతుర్ ముఖలింగం (నాలుగు ముఖాలు కలిగిన లింగం) ఆలయంలో ప్రధాన స్థానం పొందింది, అది ఇప్పటికీ ఉంది.

ఈ ఆలయం చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో 625 సంవత్సరం నాటి శాసనాలు బయటపడ్డాయి. ఇది వారణాసికి 60 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది అత్యంత పురాతనమైన అమ్మవారి ఆలయం.

భారతదేశంలోని అత్యధిక పూజలు నిర్వహించే అత్యంత పురాతన ఆలయాలలో ఇది మొదటిది. క్రీ.శ. 105లో నిర్మించిన మొట్టమొదటి దుర్గామాత శక్తి ఆలయం.

దీనిని ముండేశ్వరి అనే పర్వతం మీద ఉంటుంది. దుర్గాదేవి వైష్ణవి రూపంలో ఇక్కడ ముండేశ్వరి మాతగా దర్శనమిస్తుంది.

ముండేశ్వరి మాత చూడటానికి కొంత వరకూ వరాహ మాతగా కనిపిస్తుంది.

ఇక్కడ అమ్మవారి వాహనం మహిషి.

అమ్మవారి దేవాలయం అష్టభుజి దేవాలయం. దక్షిణ దిశలో అమ్మవారి ప్రధాన ఆలయ ద్వారం ఉండటం గమనార్హం. ఈ ఆలయంలో అమ్మవారు 10 చేతులతో దున్నపోతు పైన స్వారీ చేస్తూ మహిషాసురమర్దిని రూపంలో ఉంటుంది.

ఇక్కడ ఆచారాలు మరియు పూజలు విరామం లేకుండా నిర్వహించబడుతున్నాయని నమ్ముతారు అందువల్ల ముండేశ్వరి ప్రపంచంలోని అత్యంత పురాతనమైన క్రియాత్మక హిందూ దేవాలయాలలో ఒకటిగా పరిగణించబడుతుంది.

బీహార్‌లోని ప్రసిద్ధ ఆలయ వాస్తుశిల్పం అయిన నగారా నిర్మాణ శైలిని అనుసరించి అష్టభుజ ప్రణాళికపై ఈ ఆలయం నిర్మించబడింది.

ఆలయానికి 4 వైపులా తలుపులు లేదా కిటికీలు మరియు మిగిలిన నాలుగు గోడలలో విగ్రహాల కోసం చిన్న గుళ్ళు ఉన్నాయి. ఆలయ గోపురం లేదా శిఖరం ధ్వంసం చేయబడింది మరియు పునర్నిర్మాణ సమయంలో పైకప్పు నిర్మించబడింది. ఆలయ లోపలి భాగంలో గొప్ప శిల్పాలు ఉన్నాయి.

ఆలయ ప్రవేశ ద్వారం గంగా, యమునా మరియు ఇతర మూర్తుల శిల్పాలు ఉన్నాయి.

ఇక్కడ శివుడు కూడా 4 ముఖాలతో ఉంటాడు. ఈ ఆలయంలో సూర్యుడు, వినాయకుడు, విష్ణుమూర్తి ప్రతిమలు కూడా ఉన్నాయి.

చైత్ర మాసంలో ఈ దేవాలయానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు.

పురావస్తుశాఖ అధికారులు భద్రతా కారణాల వల్ల 9 విగ్రహాలను కోల్‌కత్తా సంగ్రహాలయానికి తరలించారు. వాటిని ఇప్పటికీ మనం అక్కడ చూడవచ్చు. ఈ ఆలయాన్ని తాంత్రికపూజలకు ప్రతీకగా భావిస్తారు.

ఈ ఆలయంలో ప్రధాన విశేషం సాత్విక బలి.

ఈ ఆలయ అద్భుత రహస్యం ఏమిటంటే, మేకను ఇక్కడ మాముండేశ్వరి ముందు బలి ఇచ్చేటప్పు ఆ మేకను ముండేశ్వరి మాత పాదల చెంత ఆ మేకను పుంచుతారు .

అలా ఉంచినప్పుడు ఆ మేక చనిపోతుంది, అయితే కొన్ని క్షణాల తర్వాత పూజారి మళ్లీ మేకపై అమ్మాఅని మొక్కి అక్షింతలు వేయ గానే

ఆ మేక మరలా యథా స్థితికి వచ్చి అక్కడి నుంచి వెళ్లిపోతుంది.

ఈ విధంగా, రక్తం లేని బలి ఇవ్వబడుతుంది ఇక్కడ .. మరియు ఇది ఎప్పటి నుండి జరుగుతుంద్ తెలియదు.

ముండేశ్వరి ఆలయంలో జరుపుకునే ప్రధాన పండుగలు శ్రీరామనవమి, శివరాత్రి మరియు నవరాత్రి.

ఈ ఉత్సవాల సందర్భంగా ఈ పురాతన ఆలయానికి భక్తులు మరియు పర్యాటకులు పొటెత్తుతారు.

పాట్నా గయా మరియు వారణాసి వంటి సమీప నగరాల నుండి ఈ ఆలయానికి రోడ్డు మార్గం ద్వారా సులభంగా చేరుకోవచ్చు.

ఆలయానికి 34 కి.మీ దూరంలో కుద్రా జంక్షన్ సమీప రైలు మార్గం.

నియోజకవర్గాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు విశాఖ జిల్లా ఇంచార్జి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖా మంత్రి విడదల రజిని చేర్కొన్నారు. శుక్రవారం విశాఖ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ సమీక్షా సమావేశం మంత్రి విడదల రజిని అధ్యక్షతన కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి తో కలిసి నిర్వహించారు. ఏపీఎంఎసిఎండీసీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ , జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్, జిల్లా అధికారులు , కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని నియోజకవర్గంలో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో భాగంగా వెనెన్యూ, జివిఎంసి , నాడు -నేడు , గడప గడపకు మన ప్రభుత్వం తదితర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ డా. ఎ .మల్లికార్జున విశాఖ పశ్చిమ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి పనులు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సమస్యలను స్థానిక ఎంఎల్ఎ, జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టిగా చర్చించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేందుకు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో సమీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాలో విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం గోపాలపట్నం, ములగాడ పరిధిలో జీవ నెం.388 ద్వారా 546 అభ్యంతరం లేని ఆక్రమణలకు క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. 466 మందికి కన్వేయన్సు డీడ్ పూర్తి చేశామన్నారు.

గోపాలపట్నం భాజి జంక్షన్ వద్ద మోడ్రన్ కూరగాయల మార్కెట్ నిర్మాణానికి ఒక వారంలోగా స్థల గుర్తింపు జరపాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించారు. నియోజకవర్గంలో తూర్పు కాపు, రెడ్డిక, కళింగ వైశ్య లకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాల జారీలో సమస్యలు లేకుండా చూడాలని సూచించారు.

నియోజకవర్గంలో జీవీఎంసీ కి చెందిన పలు అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని జీవీఎంసీ కమిషనర్ కు ఆదేశించారు.

టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో హెచ్పీసీఎల్ , రైల్వే , పోర్ట్ ట్రస్ట్ కు సంబంధించిన భూములు అధికంగా ఉన్నాయని అభివృద్ధి పనుల సమయంలో ఈ సంస్థల భూములతో సమస్యలు ఉన్నందున తక్షణమే పీరందరితో కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించారు. నియోజకవర్గంలో ఉన్న ముఖ్యమైన పనులను శీఘ్ర గతిన ప్రారంభించి పూర్తి చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున మాట్లాడుతూ నాడు-నేడు పనుల ద్వారా తూర్పు నియోజకవర్గం లో 8 పట్టణ ఆరోగ్య కేంద్రాలకు గాను 7 నిర్మాణాలు పూర్తి చేసినట్లు తెలిపారు. 3 పట్టణ ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నాడు-నేడు ద్వారా ఫేస్-%×% క్రింద 13 పాఠశాల భవనాలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఫేస్-2 లో భాగంగా 14 పాఠశాలలలో సుమారు 7 కోట్ల తో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం పనులలో భాగంగా 14 వార్డులలో అనుమతి పొందిన 73 పనులకు గాను 38 పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రైల్వే అనుమతులు పొందవలసి ఉందని, త్వరలోనే రైల్వే శాఖతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఏపీఎంఎస్ఎండీసీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు రైల్వే శాఖ తో సంబంధించినవి అధికంగా ఉన్నాయని, వేగంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎస్ ఎ ది ఫ్లైఓవర్ వద్ద లోయర్ రోటరీ పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని, పరిష్కరించాలని కోరారు. గోపాలపట్నంలో ముస్లిం సామాజిక వర్గానికి స్మశాన వాటిక నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు.

నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలను చర్చల కొరకు వార్డ్ కార్పొరేటర్లు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

సేవా భావం చాటుకున్న వాలంటీర్ ఉమేష్

రాజీవమతం, (విశాఖ సమాచారమ్): విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వృద్ధురాలు కు వాలంటీరు పింఛన్లు అందజేయడం ఎంతో ఆనందదాయకమని కొత్తకోట సర్పంచ్ కోన లోవ రాజు, ఉప సర్పంచ్ పందల దేవా ఆనందం వ్యక్తం చేశారు . వివరాలు ప్రకారం మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన పించను దారి ఇంటి కొండమ్మ ఇటీవల అనారోగ్యంతో కారణం గా ఆపరేషన్ జరిగి విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు .అయితే ప్రభుత్వం వీరికి అందిస్తున్న పించను తీసుకోవటానికి తన గ్రామానికి రావటానికి అవకాశం లేని కారణంగా వాలంటీరు దంట్ల ఉమేష్ చంద్ర స్వయంగా తన సొంత ఖర్చులు తో 90 కిలోమీటర్లు దూరంలో ఉన్న కేజీహెచ్ కు వెళ్లి వారికి పించన్ అందజేయడం జరిగింది . వైస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ గతంలో ఎన్నడు ఈ రకమైన పరిస్థితి ఉండేది కాదని నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే వాలంటీర్ల ద్వారా సచ్ఛందంగా వేరువేరు గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కూడా పెన్షన్ అందజేసే కార్యక్రమం జరుగుతుందన్నారు.వృద్ధులకు, దివ్యాంగులకు,మరియు పెన్షన్ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రతి నెల పెన్షన్ లా కాదు జీతం ఇస్తున్నట్లుగా ఉంది అంటూ ఆనందం వ్యక్తం చేశారు.దీంతో సర్పంచ్,ఉప సర్పంచ్, జల్లా వైస్సార్సీపీ సోషల్ మీడియా కో -కన్వీనర్ నాగ సీత లక్ష్మి తదితరులు వాలంటీర్ ఉమేష్ చంద్ర ని అభినందించారు.

డాక్టర్. జహీర్ అహ్మద్ పేద మహిళలకు టమాటాలు, కాయగూరలు పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు, ఏఎన్ బీచ్ హాస్పిటల్ అధినేత, డాక్టర్. సి.ఎం.ఎ. జహీర్ అహ్మద్, వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో పేద మహిళలకు టమాటాలు, కాయగూరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, ధనికులు ఉన్న చోట రైతు బజార్లను అందుబాటులో ఉంచుతున్నారు. కాయగూర ధరలు ముఖ్యంగా టమాటా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి, ఈ పేద మధ్య తరగతి కుటుంబాల వారు టమాటాలను కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారు. ఎంతోమంది ప్రభుత్వ అధికారులకు మా వివేకానంద సంస్థ వారు దక్షిణ నియోజకవర్గంలో ఒక రైతు బజార్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎక్కడో దూర ప్రాంతాల్లో గల రైతు బజార్లలో ఆధార్ కార్డు ఉన్నవారికి, ఒక కేజీ టమాటాలు ఇస్తున్నారు. మరి రోజువారి కూలీలకు వెళ్తున్న ఈ పేద ప్రజలు టమాటాలు ఎలా కొనుక్కోగలరు. వీరికి సహాయం చేయాలని ఉద్దేశంతో సుమారు 100 మంది వరకు, టమాటాలను కాయగూరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరా డ .అప్పారావు, సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువైన పాలన

కాకినాడ, (విశాఖ సమాచారమ్): గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం తదితర వ్యవస్థల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేశారని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాట్రోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అన్నారు. కాజులూరు మండలం, శీల గ్రామంలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను మంత్రి వేణుగోపాలకృష్ణ.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రజలెవరు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సేవలు అందుతున్నాయన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలోనూ విద్య, ఆరోగ్యం, వ్యవసాయం.. ఇలా వివిధ శాఖలకు సంబంధించి పది మంది సిబ్బంది ఉన్నట్లు వివరించారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా ఈ సచివాలయాల సిబ్బంది మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్నట్లు చేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులు (ఏఏఏ) ప్రతిదశలోనూ రైతులకు అండగా ఉంటున్నారన్నారు. గత వరదల సమయంలో పంట నష్టపోయిన సందర్భంలో వివరాలు సేకరించి, నష్టపరిహారం అందడంలో వీఏఏలు కీలక పాత్ర పోషించారని వివరించారు. సమాజంలో వేదరికాన్ని తొలగించడానికి వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో అమలవుతున్నాయని.. అయన మనకు ఓ వరమని పేర్కొన్నారు. ఎదుటివారి కష్టాలను గుర్తించి, సాయపడే గొప్ప మనసున్న వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. పాదయాత్ర సమయంలో పుడుల కష్టాలను చూసి.. అధికారంలోకి రాగానే పెన్షన్ పెంచారని.. నేడు ఆ పెన్షన్ రూ. 2,750కి చేరిందని ఇది మూడు వేలు అవుతుందని వివరించారు. జగనన్న అమ్మ ఒడి, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ కాపు నేస్తం, వాహన మిత్ర తదితర పథకాల ద్వారా శీల గ్రామ లబ్ధిదారులకు జరిగిన లబ్ధిని మంత్రి వేణుగోపాలకృష్ణ వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బారావు, ఎంపీపీ భారతి మురళి, ఎంపీటీసీ కృష్ణమూర్తి, శీల గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్ కళాశాలను పరిశీలించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్ కళాశాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనం మెత్తం పరిశీలించారు. మూడు అంతస్తుల్లోను పలు గదులు ఖాళీగా ఉండటం, నిరుపయోగంగా ఉండటాన్ని గమనించారు. గతంలోనే ఈ గదులను ప్రిన్సిపాల్‌కు అప్పగించాలని చెప్పినా ఎందుకు అప్పగించలేదని సంబంధిత విభాగాధిపతులను ప్రశ్నించారు. వెంటనే ఖాళీగా ఉన్న గదులను ప్రిన్సిపాల్‌కు స్వాధీనం చేయాలని ఆదేశించారు.

ఆర్ట్ కళాశాల భవనంలో ఒక అంతస్తులో వర్సిటీ నుంచి సివిల్స్ వంటి యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉపయుక్తంగా ఒక ఐఏఎస్ స్టడీ సెంటర్‌ను నెలకొల్పాలని నిర్ణయించారు. మొదటి అంతస్తులో దీనికి అవసరమైన స్థలాన్ని నిర్ణయించి, సంబంధిత ఏర్పాట్లు చేయాలని రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.వీ.ప్రాజాకు సూచించారు. అన్ని విభాగాలకు ఉపయుక్తంగా ఒక అధునాత సెమినార్ హాలును నిర్మించాలని యూనివర్సిటీ ఇంజనీర్‌కు సూచించారు. విద్యార్థులతో మాట్లాడి, తరగతులు జరుగుతన్న విధానం స్వయంగా పరిశీలించారు.

చారిత్రక ప్రాధాన్యత కలిగిన భవనంలో అవసరమైన మరమ్మత్తులను పూర్తిచేసే విధంగా ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేసారు. భవనానికి సూతనంగా లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని పరిశీలించారు. సూతనంగా నిర్మించిన టాయిలెట్స్ శుభ్రం చేయడానికి ప్రత్యేకమైన సిబ్బందిని నియమించాలని సూచించారు. అదే విధంగా విద్యార్థినుల రెస్ట్‌రూమ్‌లో వసతుల పెంపు, అధ్యాపకుల టాయిలెట్స్‌ని మార్పుచేయడం తదితర అంశాలపై ఇంజనీరింగ్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. సెయిటరింగ్ పనులు చేయించడం, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి వెంట రెక్టార్ ఆచార్య కె.సామత, ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు, యూనివర్సిటీ ఇంజనీర్ జి.శంకర రావు, ఆర్కిటెక్ ఫీమేల్ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 10న పవన్ రాక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పవన్‌కు ఏనిమా పాకాలు నేర్పినటువంటి గురు ప్రాంతం విశాఖ నగరమే..

ఆయన రాజకీయంగా శిఖరాగ్ర సమావేశాలు నిర్వహించింది కూడా విశాఖపట్నంలోనే.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 2 లక్షల మంది జనసైనికులతో సభ పెట్టింది కూడా విశాఖ నగరంలోనే. విశాఖలో బుుషికొండ అన్యాయం పీద మొట్టమొదటిగా గొంతు విసిపించింది పవన్ కళ్యాణ్.

పర్యావరణపరంగా విశాఖలో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా నసే మొట్టమొదట మాట్లాడింది పవన్ కళ్యాణ్.

జనసేన నాయకుడిని గత ఏడాది అడ్డుకునే ప్రయత్నాలు చేశారు ఇష్టం వచ్చినట్టు కేసులు పెట్టారు జనవాణి జరగకుండా అడ్డుపడ్డారు.

అసలు వారాహి వాహనాన్ని కదలనివ్వమని చెప్పారు... వారాహి యాత్ర మొదలైంది. రెండు జిల్లాల్లో విజయవంతమైంది. మూడో విడతగా విశాఖ నగరంలో అడుగుపెడుతోంది.

అలి హమారా టైం ఆగయా... అలి హమారా జనసేన టైమ్ ఆగయా... ఈనెల 10 నుంచి 19 వరకు విశాఖలో అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర.... పది రోజులు పాటు విశాఖలో అనేక అంశాలను ప్రస్తావన చేయనున్న పవన్ కళ్యాణ్.

బుుషికొండ, ముదపాక, విస్సన్నపేట, దసపల్లా, సి బి సి ఎన్ సి, ఎర్రమట్టి దిబ్బల ప్రాంతాలను సందర్శించనున్న పవన్ కళ్యాణ్. వారాహి యాత్ర కోసం పోలీసు శాఖ వారిని అన్ని అనుమతులు కోరుతాం. స్టీల్ ప్లాంట్ ,గంగవరం కార్మికుల పోరాటానికి మద్దతు తెలుపునున్న పవన్ కళ్యాణ్. పెందుర్తి లో వాలంటీర్ వల్ల హత్య కు గురైన కుటుంబాన్ని పరామర్శిస్తారు. విశాఖలో జరిగే వారాహి యాత్ర రాష్ట్రంలో వైసిపి పాలన కు చరమ గీతం పాడే శంఖారావంగా అభివర్ణించాలి. వైసీపీ నాయకుల కబంధహస్తాలలో నలిగిపోయిన విశాఖలో ప్రతి అంశాన్ని ప్రపంచానికి తెలిసేలా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడతారు.

మహాశక్తి పథకాలతో మహిళల జీవితాలలో వెలుగులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): టీడీపీ అధికారంలోకి రాగానే కుటుంబానికీ ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం అని మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం జీవీఎంసీ 83 వ వార్డు వేల్పుల వీధి రజకుల పేటలో తెలుగు మహిళ అర్బన్ జిల్లా కార్యదర్శి శంకర్ల పద్మలత, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి ఆధ్వర్యంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . మహాశక్తిపథకాలతో మహిళల జీవితాలలో వెలుగులు నింపుతాం అని అన్నారు.నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని అన్నారు.నారా చంద్రబాబు నాయుడు సంపద సృష్టితారని, జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర సంపదను దోచుకుంటున్నాడని ఆరోపించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీ దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహాశక్తి పథకాలను మహిళలకు వివరించారు.

తల్లికి వందనం పథకంతో ఇంట్లో చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఏడాదికి 15వేలు ఇస్తామని అన్నారు.ఆడబిడ్డ నిధి పథకంతో 18ఏళ్ల నిండిన మహిళలందరికీ నెలకు 1500 ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ల సురేంద్ర, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డెడ జోగి నాయుడు, అర్బన్ జిల్లా కార్యదర్శి పాలారపు త్రినాథ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, గొర్లె శేఖర్,సీనియర్ నాయకులు నాయకులు ఆళ్ల రామచంద్రా రావు, వేదుల బాలాజీ, అదిమూర్తి, బొడ్డు లోవ రాజు, క్రిదామ్, దాడి జగన్,మహిళా నాయకులు వేదుల సూర్య ప్రభ,కాయల ప్రసన్న లక్ష్మి, మేడిశెట్టి రాధ, కొటిని ఉమా, సత్యవతి, భీసెట్టి హేమ, బొమ్మల దేవి, మెడిశెట్టి నూకరాజు, మొసా నూకరాజు, కర్రి గోపీ,కొణతాల వాసు,ఆకుల నానాజి, జగన్,రమేశ్, సాయి దీపు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషనర్ తనిఖీలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి కాంతారావు అనకాపల్లి జిల్లా తనిఖీల పర్యటనలో భాగంగా రెండవ రోజు బోడవరం నియోజకవర్గంలో పర్యవేక్షించడం జరిగింది. ముందుగా ఎఫ్ పి షాప్ సందర్శించారు. లక్ష్మిపురం అంగన్వాడీ కేంద్రంలో గుడ్ల విషయంలో 657 కి 686 ఉన్నాయి, హేజరు పట్టి స్టాక్ రిజిస్టర్ రికార్డు సరిగ్గా నిర్వహించట్లేదు . ఫలితంగా మెమో జారీ కి ఆదేశించడం జరిగింది. . ద్వారకా నగర్ అంగన్వాడీకి మెమో జారీ చేశారు. అనంతరం జల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల బోడవరం నందు జగనన్న గోరుముద్ద ఆహార నాణ్యత పరిశీలించి విద్యార్థులకు వారి భవిష్యత్తుకు సంబంధించి పలు సూచనలు చేయడం జరిగింది.

తెలంగాణ కాపు నాయకుడు మిర్యాల రాఘవరావుకి బందరులో భారీ సన్మానం

మిర్యాలను సన్మానిస్తున్న కాపు నాయకులు

మచిలీపట్టణం, (ఆర్ఎన్ఎ): స్థానిక మచిలిపట్నం కూపరుెడ్డి దారిటబుల్ ట్రస్ట్ నందు ప్రముఖ వ్యాపార వేత్త, ప్రముఖులు హైదరాబాద్ లో స్థిరపడిన కాపునాయకుడు మచిలీపట్నం వాసి,తెలంగాణ రాష్ట్ర కాపు సంఘాల అధ్యక్షులు మిరియాల రాఘవరావు ను రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు తో సహా పలువురు కాపు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో కాపు సంఘాల కు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు హైటెక్ సిటీలో 5. ఎకరాల భూమిని కేటాయించడానికి మిర్యాల రాఘవరావు తో కొంతమంది కాపు రిటైర్డ్ ఐఏఎస్ ఉద్యోగులు కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో కాపు భవనాల ఏర్పాటుకు మిర్యాల రాఘవరావు చేసిన కృషి కి కేసీఆర్ ఎంతో చొరవతో భూమి కేటాయించిన సందర్భంగా మచిలీపట్నం వచ్చిన ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం బుల్లెట్ ధర్మా రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రాఘవరావు గారు మాట్లాడుతూ మాకు ఎంతో సన్నిహితంగా ఉండే మా సోదరుడు బుల్లెట్ ధర్మారావు రంగా గారి అనుచరులు అందరికీ చిరపరిచితుడు ఆయన పేరులోనే బుల్లెట్ అంటే తెలియని వారు లేరు ఆయన నాకు ఈ విధంగా అన్ని కాపు సంఘాల వారిని కలుపుకుని నేను పుట్టిన ఈ గడ్డమీద నాకు ఈ సన్మాన కార్యక్రమం చేసినందుకు ప్రతి ఒక్కరిని పేరుపేరునా నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ సందర్భంగా కేసీఆర్ గారికి కేటీఆర్ గారికి కూడా నేను రుణపడి ఉంటూ అని వారికి రాఘవరావు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాపులందరూ కేసీఆర్ కి సపోర్ట్ చేసిన మన ఆంధ్రాలో మాత్రం మన కాపు బిడ్డకే కాపులందరం సపోర్ట్ చేస్తామని మిరియాల రాఘవరావు తెలియజేసినారు. ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ మన మచిలీపట్నంలో పుట్టి తెలంగాణ రాష్ట్రంలో ఒక సింహంలా అన్ని కాపు సంఘాలను ఏకం చేసి అధ్యక్షుడిగా ఉండి కాపు సంఘాలకు 5 ఎకరాల భూమి సంపాదించడం చాలా హర్షించదగ్గ విషయమని మా అన్నగారు రాఘవరావు గారు ఇలాగే ఇంకా ఎన్నో ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి కాపు సోదరులకు మహిళలకు బుల్లెట్ ధర్మారావు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి కూనపురెడ్డి సుబ్బారావు, కూనపురెడ్డి బ్రహ్మయ్య , పంతం గజేంద్ర , వన్నెం రెడ్డి శ్రీనివాసరావు,కొరడ్ల సుశీల , లంకి శెట్టి నీరజ ,హాస్పటల్ నరసింహారావు ,పైర్ ఆఫీస్ సుధాకర్ , మాజీ ఎం పి అంబటి బ్రాహ్మణయ్య పి.ఎ. ఆంజనేయులు ,నూరిశెట్టిహరికృష్ణ ,విన్నకోట సుబ్బారావు ,తోట రంగనాథ్ ,చలమలచెట్టి రామకృష్ణ ,జరుగువెంకట సుబ్బారావు ,కొల్లు శ్రీనివాస్ ,పినిశెట్టి వేణు ,మోగంటి బాలాజి ,బాకే విజయకుమార్, వన్నెం రెడ్డి ప్రసాద్ ,వెన్నా నాగసుబ్బారాజ్, గాంధీ నగర్ ముఖర్జీ, కమ్మిలి సత్యనారాయణ ,మోగంటి జేబీ రావు ,తూము సత్యం , వలిశెట్టి సుధాకర్ , వెన్నా దుర్గ, వన్నెం రెడ్డిసత్యనారాయణ ,సలువురు రంగా అభిమానులు రాధా రంగా మిత్రమండలి నాయకులు, వివిధ కాపు సంఘాల కు చెందిన నాయకులు,మహిళలు,విరివిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవరావు ని భారీగా సంఖ్యలో శాలువాలతో సత్కరించి పుష్ప మాలంకృతులను చేశారు.

ఎన్టిపిసి కార్మికులు సమ్మె రెండో రోజు

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఎన్ టి పి సి సింహాద్రి లో రెండో రోజు కొనసాగుతున్న సమ్మె కాంట్రాక్ట్ కార్మికుల డ్రస్ అలవెన్స్ అగ్రిమెంట్ చేయాలని జెడెంట్ కార్డు పై ఎన్ టి పి సి లోనే ఉండాలని వైద్య పరీక్ష పేరుతో కార్మికులను వేధింపులకు గురి చేయడం ఆపాలని తదితరసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అందోళన చేపట్టారు. డ్రస్అలవెన్స్ అగ్రిమెంట్ పూర్తి అయి రెండు సంవత్సరాలు కావస్తున్నా యాజమాన్యం మొండిగా నిర్లక్ష్యంగా బాధ్యతారహితంగా వ్యవహరించడం దుర్మార్గమని వెంటనే చర్చలు చేసి సమస్యల పరిష్కరించాలని కార్మిక నేతలు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జరిగే అందోళనకు యాజమాన్యాన్ని బాధ్యత వహించాలని కార్మిక నేతలు హెచ్చరించారు. సిఐటియు నాయకులు కె. ఎం. శ్రీనివాస్, ఐ ఎన్ టి సి నాయకులు ఎన్. రామచంద్ర రావు, టి ఎస్ టి సి నాయకులు ఎం.అప్పలనాయుడు ,బి ఎం ఎస్ ఎం.పి. నాయుడు, సిఐటియు నాయకులు గని శెట్టి సత్యనారాయణ, ఐ ఎన్ టి సి నాయకులు పెంటారెడ్డి, బి ఎం ఎస్ బి రమణ మాట్లాడారు, సమ్మె శిబిరానికి స్థానిక ఎమ్మెల్యే అడీప్ రాజ్ చేరుకొని సమ్మెకు మద్దతు ప్రకటించారు. యాజమాన్యం సమస్య పరిష్కరించే వరకు అండగా ఉంటానని కార్మికులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్మిక సమస్యలు పరిష్కరించాలని, ఎన్టిపిసి యాజమాన్యం మొండి వైఖరి నశించాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్టిపిసి మెయిన్ గేట్ నుండి పరిపాలన భవనం వరకు మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిపి నాయుడు, బంగారు బాబు, పెంటా రెడ్డి, కే రెడ్డి అప్పలరాజు, ఎంపిపి సైల శ్రీనివాసరావు, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలి : కలెక్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇంటింటి సర్వే క్షుణ్ణంగా చేసి జిల్లాలో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ఎలక్టోరల్ రోల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న పొరపాటుకు కూడా అవకాశమీయకుండా పారదర్శకంగా అర్హులైన అందరి పేర్లు జాబితాలో ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. ఈ విషయమై బిఎల్ఓ లకు క్షుణ్ణమైన అవగాహన కలిగించాలన్నారు. ప్రతి మంగళవారం నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీలతో జరిగే సమావేశంలో వివరాలను తెలియ జేయాలన్నారు. నిబంధనల ననుసరించి కొత్త ఓటర్ల చేర్పు, మరణించిన లేదా వేరొకచోటికి వెళ్లిన వారి తొలగింపులు, సవరణలతో రాగల 15 రోజుల్లో పూర్తి జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఓటరును తొలగించే క్రమంలో స్పష్టమైన పరిశీలన, డాక్యుమెంటు, ఆధారాలు, ఫారం 7 తప్పక ఉండాలన్నారు. పందమంది ఓటర్లలో రెండుకు మించి తొలగింపులు ఉంటే ఏఈఓ లేదా అడిషనల్ ఏఈఓ పరిశీలించాలన్నారు. కొత్తగా చేర్పే ఓట్లు కూడా ఎక్కువగా ఉంటే క్షుణ్ణమైన తనిఖీ చేయాలన్నారు. 18 సం.ల వయస్సు కు సంబంధించి గుర్తించిన తేదీల ప్రకారం ఓటర్లను నమోదు చేయాలన్నారు. ప్రతి డోర్ నెంబర్ ను తనిఖీ చేయాలన్నారు. ఓట్ల చేర్పులు మార్పులు తొలగింపులు అన్నీ పూర్తి పొదరర్శకంగా ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ననుసరించి సంబంధిత ఫారం 6, 7, 8, 9, 10, 11 పారాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సురభి రాజ్, జిల్లా ఉప ఎన్నికల అధికారి డిఆర్వో పి. వెంకటరమణ, అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం, ప్రత్యేక ఉపకలెక్టర్లు ప్రమీలగాంధీ, అనిత, జ్ఞాన వేణి, రామలక్ష్మి, తహసీల్దారులు ఎం.వి.రత్నం, భాగ్యవతి, తిరుమల బాబు, అన్నాజి రావు, ఏ సెక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డి.టి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ సఖి -2 పోస్టర్ అవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం కార్యేషు ఈవెంట్స్ ఆధ్వర్యంలో జరగబోయే శ్రావణ సఖి -2 పోస్టర్ ఆవిష్కరించిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి. ఈ సందర్భంగా వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి మాట్లాడుతూ అన్నిరంగాల్లో పురుషులకు ధీటుగా మహిళలు రాణించి తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యేషు నిర్వాహకులు ఇందు, జయలక్ష్మి, జయరెడ్డి, ఉష, లక్ష్మి, రాజి తదితరులు పాల్గొన్నారు.

జోన్-3లో అనుమతులపై అనుమానాలు

రెవెన్యూ అధికారిణి పద్మజ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ మూడవ జోన్ కార్యాలయ పరిధిలో 11వ వార్డు టిపిటి కాలనీలో మూడుసార్లు ఈ.ఆర్.పి .నెంబర్లపై ఓపెన్ చేసినట్లు నమోదు అయింది. ఇ.ఆర్. పి. నంబర్లు 42707 _2023 XZ, 49150_2023_ZF,52654 _2023 _OI అసెస్మెంట్ నెంబర్..1086100623, మ్యుటేషన్ వివరాలను పరిశీలిస్తే, జోన్ 3 అధికారుల వ్యవహారం అర్థమవుతోంది. దరఖాస్తు దారుడు 417 గజాలలో 1400 చ.అడుగుల గ్రౌండ్ ఫ్లోర్, బిల్డింగ్ ఉందని, మ్యుటేషన్కు తేదీ.26.04.23న దరఖాస్తు చేసుకోగా, మ్యుటేషన్ ఛార్జీ కట్టకపోవడంతో ఫైలను తిరస్కరించారు. తరువాత తేది. 23.05.2023న, రెండోసారి జీవీఎంసీ చలానా నిమిత్తం 19000 ఒకసారి, 8000 మరోసారి అప్లికేషన్ రీఓపెనింగ్కు వెయ్యి రూపాయలు, మాత్రమే జీవీఎంసీకి దరఖాస్తుదారుడు చెల్లించాడు. సదరు స్థలం గవర్నమెంట్ రేటు ప్రకారం 70,000 ఉండగా, డబల్ మ్యూటివేషన్ మేరకు సుమారుగా 64000 కట్టవలసి ఉంది. ఎందుకంటే అప్పటికే రెండు పేర్లు మారడం వల్ల డబల్ మ్యుటేషన్ చేయవలసిన అవసరం ఉంది. దీనికోసం 27000 మాత్రమే చెల్లించారు. ఈ ఫైల్ అప్రూవ్ చేయడం విశేషం. అంతేకాకుండా సదరు దరఖాస్తు దారుడు రెండవసారి దరఖాస్తు చేసుకోగా జోన్ 3 రెవెన్యూ ఆఫీసర్, దరఖాస్తుదారుడు పెట్టుకున్న సదరు స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్ళగా పాటలో చూపిన మాదిరిగా ఆ స్థలంలో 1400 చ.అడుగుల ఎటువంటి ఇల్లు లేదని అంతా ఖాళీ స్థలమేనని, ఖాళీ స్థలం ఫోటోను మాత్రమే దరఖాస్తుతో అప్లోడ్ చేయమని, రిమార్క్స్ ఈ ఆర్ పి, లో నమోదు చేశారు. ఈ కారణంగా జోనల్ కమిషనర్ దరఖాస్తును తిరస్కరించారు.

మరలా వార్డు సచివాలయ అడ్మిన్ పార్వతి మరియు రెవెన్యూ అధికారిణి ఇచ్చిన సలహా మేరకు మళ్లీ తేదీ.08.06.2023న దరఖాస్తు చేసుకోగా 11వ వార్డు అడ్మిన్ పార్వతి, మరియు ఆర్ఐ కలిసి ఫైలును ఆమోదించారు. రెవెన్యూ ఆఫీసర్ యధావిధిగా సదరు అప్లికేషన్ రాసి పెట్టిన స్థలంలో ఎటువంటి ఇల్లు లేదని, వేకెంట్ ల్యాండ్ టాక్స్ వెయ్యాలని రిమార్క్స్ లో ఇచ్చినట్లు ఈ. ఆర్. పి.లో చూపారు. అదే తరుణంలో జోనల్ కమిషనర్ లాగిన్ నుండి ఎటువంటి రిమార్క్స్ రాయకుండా.. తేదీ.28.06.2023న ఫైలును ఆమోదించేశారు. ప్రభుత్వ మార్కెట్ ధర ప్రకారం. 417 గజాలకి, గజం రేటు 70000 రూపాయలు ఉండగా గ్రౌండ్ ఫ్లోర్ 1400 ఎస్ఎఫ్టికి, కలిపి 3 కోట్ల 11 లక్షల 50 వేలు,వరకు గవర్నమెంట్ రేట్ ప్రకారం అవుతుంది.

ఇదిలా ఉంటే..

ఇంటి పన్ను, టైటిల్ బదిలీల విషయంలో జోనల్ కమిషనర్కు కోటి రూపాయలు వరకు మాత్రమే ఆమోదించేందుకు అనుమతి ఉంది. కానీ ఈ ఫైల్ మ్యుటేషన్ దరఖాస్తు విలువ 3 కోట్లు రూపాయలు దాటి ఉంది. ఇటువంటి ఫైళ్లను జోనల్ కమిషనర్ ఆమోదించడం చట్టవిరుద్ధం అవుతుంది.

ఈ విషయంపై జోనల్ కమిషనర్ను కలిసి వివరణ కోరేందుకు ఈ ప్రతినిధి ప్రయత్నించగా వారు అందుబాటులో లేరు.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 06-8-2023, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

9393949345, 8074541283

Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776